


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 09 మార్చి 2022 సంపుటి:03 సంచిక:181 పేజీలు:4 వెల: రూ 3-00


# ప్రతి మహిళలో ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది: సీఎం జగన్



విజయవాడ, మార్చి 8, కాపు నేస్తం ద్వారా ఇప్పటివరకు రూ.982 కోట్లు సాయం చేశామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. 34 నెలల కాలంలో మహిళల చేతికి రూ.లక్షా 18 వేల కోట్లు అందించామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా సాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామ సచివాలయంలో మహిళా పోలీస్ నియామకం విప్లవాత్మక మార్పు అని అన్నారు. డిప్యూటీ సీఎం, హోం మంత్రి పదవులు కూడా మహిళలకే ఇచ్చామని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో 51 శాతం మహిళలే పనిచేస్తున్నారని సీఎం తెలిపారు. 31 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని సీఎం వైఎస్ జగన్ అన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన కల్పించిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదని తెలిపారు. విద్యా దీవెన ద్వారా రూ.6,260 కోట్లు నేరుగా అందించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1800 కోట్లు కూడా చెల్లించామని తెలిపారు. ఇలాంటి పథకాలు గత ప్రభుత్వం ఏనాడు అమలు చేయలేదని అన్నారు. సంపూర్ణ పోషణ పథకం ద్వారా 34.16లక్షల మంది మహిళలకు మేలు చేకూరుతోందని తెలిపారు.సంపూర్ణ పోషణ పథకానికి రూ.2వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని సీఎం తెలిపారు. మహిళల రక్షణ కోసం దిశ చట్టం, దిశ యాప్, దిశ పీఎస్‌లు తీసుకొచ్చామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దిశ యాప్ రూపొందించామని పేర్కొన్నారు. కోటి 13 లక్షల మంది మహిళలు దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. అన్ని జిల్లాల్లో దిశ ఫోరెన్సిక్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. రెండున్నర ఏళ్లుగా అధికారాన్ని మహిళల కోసం వినియోగించామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్ ఆసరా వడ్డీ పథకం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. వాలంటీర్లుగా 53 శాతం మహిళలే ఉన్నారని తెలిపారు. అమ్మఒడి పథకం ద్వారా ఇప్పటివరకు రూ.13వేల కోట్లు ఇచ్చామని తెలిపారు. క్రమం తప్పకుండా సున్నా వడ్డీ చెల్లిస్తున్న ప్రభుత్వం ఎక్కడా లేదని అన్నారు. వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.2,354కోట్లు నేరుగా జమ చేశామని పేర్కొన్నారు. వైఎస్సార్ చేయూత ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు రూ. 9,180 కోట్లు సాయం అందించామని తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీన చేతిలో పెన్షన్ పెడుతున్న ప్రభుత్వం ఎక్కడా లేదని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ అక్క, ప్రతీ చెల్లెమ్మకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మన చుట్టూ ఉన్నది మహిళా ప్రజా ప్రతినిధులేనని చెప్పారు. ప్రతి మహిళలో ఆత్మవిశ్వాసం కనిపిస్తోందని తెలిపారు. సాధికారతకు మహిళలు ప్రతినిధులుగా నిలుస్తున్నారని అన్నారు. మహిళలకు 51 శాతం పదవులు కేటాయించాలని చట్టం చేశామని తెలిపారు. మహిళల కోసం చట్టం చేసిన తొలి ప్రభుత్వం మనదేనని అన్నారు. దేశ చరిత్రలోనే ఇంత మంది మహిళా ప్రజాప్రతినిధులతో సభ జరిగి ఉండదని తెలిపారు. జడ్పీ ఛైర్ పర్సన్‌లుగా 54శాతం మంది మహిళలే ఉన్నారని అన్నారు.13 జడ్పీ చైర్మన్‌లతో ఏడుగురు మహిళలేనని తెలిపారు. మహిళలకు 51 శాతం



పదవులు ఇచ్చిన ఏకైక రాష్ట్రం ఏపీ అని గుర్తుచేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లుగా 64 శాతం మహిళలే ఉన్నారని తెలిపారు. నామినేటెడ్ పోస్టులు, కాంట్రాక్టులు మహిళలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. మహిళా సాధికారత జగనన్న వల్లే సాధ్యమైందని డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి తెలిపారు. దేశంలో ఏ మహిళకు దక్కని గౌరవం ఏపీ మహిళలకు దక్కిందని అన్నారు. సీఎం వైఎస్ జగన్‌కు మహిళలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ.. మహిళా సాధికారత జగనన్న వల్లే సాధ్యమైందని తెలిపారు. మహిళలను సీఎం జగన్ అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.నగరి ఎమ్మెల్యే రోజా మాట్లాడుతూ.. సీఎం జగన్ లాంటి మహిళా పక్షపాతి.. దేశంలోనే ఉండరని తెలిపారు. నారీ భేరీ సౌండ్.. నారావారి కర్ణభేరిలో రీసౌండ్ రావాలని అన్నారు. సీఎం జగన్ మహిళా సాధికారతను ఆచరణలో పెట్టి చూపించారని తెలిపారు. సీఎం జగన్ మహిళలను మహారాణులను చేశారని గుర్తుచేశారు. మహిళ బావుంటే, కుటుంబం బావుంటుందని నమ్మే వ్యక్తి.. సీఎం జగన్ అని అన్నారు.

# సంగం బ్యారేజీకి గౌతమ్‌రెడ్డి పేరు: సీఎం వైఎస్ జగన్




అమరావతి: గౌతమ్‌రెడ్డి లేని లోటు పూడ్చలేనిదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గౌతమ్‌రెడ్డి మృతి తనకు,పార్టీకి, రాష్ట్రానికి తీరని లోటు అని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రెండోరోజు గౌతమ్‌రెడ్డి మృతిపై ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. సభ్యులు ప్రసంగించిన అనంతరం సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. గౌతమ్‌రెడ్డి తనకు చిన్నప్పట్నుంచి మంచి స్నేహితుడని గుర్తు చేసుకున్నారు.మంచి స్నేహితుడ్ని కోల్పోవడం బాధాకరమని అన్నారు. గౌతమ్‌రెడ్డి అకాల మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు. చాలా సందర్భాల్లో గౌతమ్‌రెడ్డి తనకు అండగా నిలబడ్డారని సీఎం జగన్ గుర్తుచేశారు. ఆయన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారని తెలిపారు. రాష్ట్రంలోకి కొత్త కంపెనీలు రావడంలో గౌతమ్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు.పారిశ్రామిక మంత్రిగా గౌతమ్‌రెడ్డి చాలా కృషి? చేశారని తెలిపారు. గౌతమ్‌రెడ్డి లేకపోయినా ఆయన కన్న కలలు నెరవేరుస్తామని సీఎం జగన్ అన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా ఉదయగిరికి తాగునీటిని అందిస్తామని తెలిపారు. సంగం బ్యారేజీ పనులను 6 వారాల్లో పూర్తి చేస్తామని అన్నారు. సంగం బ్యారేజీకి మేకపాటి గౌతమ్‌రెడ్డి పేరు పెడతామని అసెంబ్లీలో సీఎం వైఎస్ జగన్ ప్రకటించారు.

# ఏపీ పోలీసుల తీరును ఆక్షేపిస్తూ హైకోర్టులో పిటిషన్

అమరావతి: ఏపీ పోలీసుల తీరును ఆక్షేపిస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఎఫ్ఆర్ వివరాలను వెల్లడించకుండా అరెస్టులు, రిమాండ్‌లు జరుగుతున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషన్‌పై న్యాయవాది ఉమేష్ చంద్ర వాదనలు వినిపించారు. 167 సీఆర్‌పీసీ ఉల్లంఘనలు జరుగుతున్నాయన్న ఉమేష్‌చంద్ర వాదనలతో హైకోర్టు



ఏకీభవించింది. పోలీసుల చర్యలను పరిగణనలోకి తీసుకోకుండానే రిమాండ్ విధించడం హక్కులను భంగపర్చడమేనని, అభియోగాల వివరాలు నిందితలను తెలియజేకపోవడం చట్ట ఉల్లంఘనే అవుతుందని పేర్కొంది. ఏపీలో ఇష్టారీతిన రిమాండ్‌లు విధించడం కుదరదని హైకోర్టు తెలిపింది. దిగువ స్థాయి జడ్జిలు విచక్షణతో నిర్ణయం తీసుకోవాలని సూచించింది. దిగువ కోర్టుల మెజిస్ట్రేట్లు విచక్షణతో నిర్ణయం తీసుకోవాలని, ఎఫ్ఐఆర్ నమోదైన 24 గంటల్లో అప్‌లోడ్ చేయాలని కోర్టు ఆదేశించింది. ఎలాపడితే అలా కేసులు పెడితే కుదరదని వార్నింగ్ ఇచ్చింది. విచక్షణ లేకుండా రిమాండ్‌కు ఆదేశిస్తే బాధితులు హైకోర్టును ఆశ్రయిస్తే మెజిస్ట్రేట్లపై శాఖాపరమైన చర్యలని హైకోర్టు పేర్కొంది.

# వైసీపీ ప్రభుత్వంపై సోమువీర్రాజు ఫైర్

కృష్ణాజిల్లా: సమగ్ర అభివృద్ధిపై దృక్కోణం కావాలని, వైసీపీ ప్రభుత్వానికి సరైన దృక్కోణం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు అన్నారు. 7000 కోట్లు కేంద్రం జలజీవన్



మిషన్‌కు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం అందిపుచ్చుకులేని పరిస్థితి ఉందన్నారు. జలజీవన్ మిషన్‌లో ప్రతి ఇంటికి కుళాయి కేంద్రం ఇస్తున్న వైసీపీ ప్రభుత్వం కుళాయిలు ఇవ్వడం లేదన్నారు. రేషన్ బియ్యానికి రెండు రూపాయల రాయితీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుందన్నారునరేంద్ర మోదీ ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి కి నాంది పలికారని ఆయన పేర్కొన్నారు.

# గోధుమల డిమాండ్‌ను భారత్ వాడుకోవాలి: మోదీ



ప్రపంచవ్యాప్తంగా గోధుమలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, గోధుమల ఎగుమతిలో భారత్ అగ్రగామిగా నిలవాలని ప్రధాని మోదీ అన్నారు. దీనికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు అన్నిశాఖలు దృష్టి సారించాలని ఆయన సూచించారు. 'ఫైనాన్సింగ్ ఫర్ గ్రోత్ అండ్ యాస్పిరేషనల్ ఎకానమి' అనే అంశంపై ఆర్థికశాఖ మంగళవారం నిర్వహించిన వెబినార్‌లో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశం ఆర్థిక ప్రగతి సాధించే అంశాలపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే గోధుమల ఎగుమతిలో రష్యా ఉక్రెయిన్‌లు అగ్రస్థానంలో ఉన్నాయి. రష్యా రెండో స్థానంలో, ఉక్రెయిన్ నాలుగో స్థానంలో ఉన్నాయి. అయితే, ఈ రెండు దేశాల మధ్య యుద్ధంతోపాటు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా గోధుమలకు డిమాండ్ పెరిగింది. గోధుమ ధరలు భారీగా పెరిగాయి. దీంతో ఈ అవకాశాన్ని వాడుకోవాలని మోదీ సూచించారు. "భారత్ గోధుమల ఎగుమతిలో కీలక స్థానంలో ఉంది. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో అంతర్జాతీయంగా మన దేశ గోధుమలకు డిమాండ్ పెరిగింది. దీనికి తగ్గట్లుగా నాణ్యమైన గోధుమల్ని సరఫరా చేయడంపై దృష్టిపెట్టాలి. దీంతో క్రమంగా మన మార్కెట్ విస్తరిస్తుంది. మార్కెట్‌లో గోధుమల ఎగుమతిలో మన స్థానం పదిలంగా ఉంటుంది.

అయితే, దీనికి ఆర్థిక శాఖ, ఎగుమతులు-దిగుమతుల శాఖ, షిప్పింగ్ ఇండస్ట్రీ వంటివన్నీ కలిసి సమన్వయంతో పనిచేయాలి" అని మోదీ సూచించారు. అలాగే దేశం ఆర్థికంగా వృద్ధి చెందేందుకు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రపంచవ్యాప్తంగా భారత్ అగ్రగామిగా నిలిచేందుకు అవసరమైన 8 నుంచి 10 కీలక రంగాలపై దృష్టిపెట్టాలని మోదీ అన్నారు. నిర్మాణ రంగం, స్టార్టప్‌లతోపాటు, డ్రోన్స్, స్పేస్‌వంటి రంగాల్లో భారత్ టాప్ 3లో ఉంటుందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటోందని, దీనికోసం బడ్జెట్‌లో అన్ని చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు.

# ఏపీ రాజధాని హైదరాబాదే

విజయవాడ, మార్చి 8, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయిన సమయంలో.. ఉమ్మడి రాష్ట్ర విభజన చట్టం ప్రకారం 2024 వరకు ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదేనని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. దాన్ని ఆధారంగా చేసుకునే న్యాయస్థానాలు మాట్లాడి ఉంటాయని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం దృష్టిలో అమరావతి శాసన రాజధాని మాత్రమేనని అన్నారు. గత ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ప్రకటించింది. ఈ తీర్మానం చట్ట ప్రకారం జరగలేదని మంత్రి తెలిపారు. అందువల్ల విభజన చట్టం ప్రకారం 2024 వరకు ఏపీ రాజధాని హైదరాబాదేనని స్పష్టం చేశారు. రాజధానిని గుర్తించాక పార్లమెంటుకు పంపించి, అక్కడ ఆమోదం పొందాకే చట్ట సవరణ చేస్తామని వెల్లడించారు.గతంలోనూ అమరావతి రాజధానిపై మంత్రి బొత్స కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అభివృద్ధి జరగాలనేదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం మూడు రాజధానులకే కట్టుబడి ఉందని చెప్పారు. ఇదే మాటను ఒకటికి పది సార్లు చెబుతున్నామన్నారు. మూడు రాజధానుల నిర్మాణం తమ పార్టీ విధానమని స్పష్టం చేశారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి జరగాలంటే పాలన వికేంద్రీకరణ తప్పనిసరి అని అన్నారు. ప్రతిపక్ష నేతల అభిప్రాయాలు తమ ప్రభుత్వానికి ప్రామాణికం కావని వెల్లడించారు.మరోవైపు మూడురాజధానులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. రాష్ట్రానికి అమరావతే రాజధాని అని స్పష్టం చేసింది. మాస్టర్ ప్లాన్‌లో ఉన్నది ఉన్నట్లుగా 6 నెలల్లో అమరావతిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. రైతులకు ఇచ్చిన హామీ మేరకు మూడు నెలల్లో ప్లాట్లు అభివృద్ధి చేసి ఇవ్వాలని సూచించింది. రాజధానిపై చట్టాలు చేసే అధికారం శాసనసభకు లేదని వెల్లడించింది. అమరావతి కోసం సేకరించిన భూములను రాజధాని అవసరాలకే వినియోగించాలని ఆదేశించింది. అంతేకాకుండా అమరావతి నుంచి ఏ కార్యాలయాన్నీ తరలించడానికి వీల్లేదని స్పష్టం చేసింది.ఏపీ రాజధాని విషయంలో మంత్రి బొత్స చేసిన వ్యాఖ్యలపై ఉరవకొండ టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఏపీకి మూడు రాజధానులు అనే వైసీపీ ప్రభుత్వం చెప్పిందని.. తాజాగా మూడు రాజధానులు పోయి.. నాలుగో రాజధాని హైదరాబాద్ కూడా వచ్చి చేరిందని పయ్యావుల కేశవ్ ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో తనకు అన్ని విధాలుగా ఉపయోగపడిన తెలంగాణ సీఎం కేసీఆర్ రుణాన్ని తీర్చుకోవడానికి జగన్ ఏపీని సర్వనాశనం చేయాలని కంకణం కట్టుకున్నారని ఆరోపించారు.ఏపీ రాజధాని విషయంలో వైసీపీ నేతల మనసులో ఎంత కుట్ర దాగుందో మరోసారి బయటపడిందని టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. వైసీపీ నేతలు ఇంకా హైదరాబాద్‌నే ఏపీ రాజధానిగా భావిస్తున్నారని.. చివరకు వారికి మిగిలేది అదేనన్నారు. విభజన చట్టంలో ఏపీకి రావాల్సిన అంశాలపై వైసీపీ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో చెప్పాలని పయ్యావుల కేశవ్ డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు ఇంతకంటే ఏం కావాలని.. జగన్ మౌనంగా ఉండటమే కావాలన్నారు.

## చంద్రబాబుపై ఎమ్మెల్యే రోజా పంచ్‌లు.. టీడీపీకి కొత్త అర్థం..

విజయవాడ: నారీ భేరీ సౌండ్.. నారావారి కర్ణభేరిలో రీసౌండ్ రావాలని ఎమ్మెల్యే రోజా అన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో మంగళవారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో ఆమె మాట్లాడుతూ, వైఎస్ జగన్ లాంటి మహిళా పక్షపాతి సీఎం.. దేశంలోనే ఉండరన్నారు."సీఎం జగన్ మహిళా సాధికారతను ఆచరణలో పెట్టి చూపించారు. మహిళలను మహారాణులను చేశారు. మహిళా సాధికారతకు పట్టం కట్టేలా పథకాలు అమలు చేస్తున్నారు. సీఎం వైఎస్ జగన్ మహిళలందరికీ దేవుడితో సమానం" అని రోజా అన్నారు."చంద్రబాబు, లోకేష్‌కు మహిళల గురించి మాట్లాడే అర్హత లేదు. నారావారి నరకాసుర పాలన ఎలా ఉంటుందో ప్రజలు చూశారు. టీడీపీ అంటే.. తెలుగు దుశ్శాసన పార్టీ. చంద్రబాబు.. వైఎస్ జగన్ బోత్ ఆర్ నాట్ సేమ్. చంద్రబాబు మోసగాడు.. జగనన్న మొనగాడు బోత్ ఆర్ నాట్ సేమ్. చంద్రబాబుకు, వైఎస్ జగన్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది" అని ఎమ్మెల్యే రోజా తన మార్క్ పంచ్‌లు విసిరారు.



# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో చోరీ

**- సీసీ కెమెరాల వైర్ కట్‌చేసి కెమెరాలను ఎత్తుకుపోయిన వైనం**

**-దుండగుల ఆచూకీ కోసం పోలీసులు గాలింపు**

ఎమ్మిగనూరు మార్చి 8, ( విభారె):- పట్టణంలో దొంగలు తెలివిమిరిపోయారు. దొంగతనం చేయడంతో పాటు ఏకంగా సీసీ టీవీ కెమెరాల్ని కూడా ఎత్తుకుపోయిన ఘటన ఎమ్మిగనూరు పట్టణంలో చోటుచేసుకుంది. స్థానిక శిల్పా ఎస్టేట్ లో వున్న అయ్యప్పస్వామి దేవాలయంలో సి.సి కెమెరాల చోరీ జరిగింది.సోమవారం ఉదయం జరిగిన ఈ ఘటనలో ఆలయ ఆవరణంలో ఉన్న సి.సి కెమెరాలు అపహరణకు గురైనట్టు శ్రీ అయ్యప్పస్వామి సేవా సమితి కమిటీ అధ్యక్షులు జె.మల్లి స్వామి గుర్తించారు.అనంతరం కమిటీ సభ్యులకు సమాచారాన్ని అందించి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆలయం ఆవరణలో 4 సీసీ కెమెరాలు ఉన్నాయి. చోరీకి పాల్పడిన దుండగులు సీసీ కెమెరాల వైర్లను కట్‌చేసి,2 కెమెరాలను ఎత్తుకెళ్లిపోయారని అన్నారు. ఆలయం వద్ద వాచ్‌మన్ ఉన్నప్పటికీ,దుండగులు వెనుకవైపునున్న గోడ దూకి



లోపలికి ప్రవేశించారు. దీంతో దుండగుల రాకను వాచ్‌మన్ గుర్తించి ఉండకపోవచ్చునని అధ్యక్షులు మల్లిస్వామి తెలిపారు. గతంలో హుండీలో ఉన్న డబ్బులు కొరకు హుండీ లాకర్ ను తెరిచేప్రయత్నం చేసి విఫలమైయ్యారని అధ్యక్షులు పేర్కొన్నారు. ఆలయంలో లభించిన ఆనవాళ్ల ప్రకారం పాతనేరస్థుల పని అయివుండవచ్చు? లేదా ఆలయం గురించి బాగా తెలిసినవారిపనైనా అయి ఉండవచ్చునన్నారు.ఆలయంలో చోరీ జరిగిన తీరుని చూస్తే ఇక్కడి పరిసరాలపై బాగా అవగాహన ఉన్నవారే చోరీకి పాల్పడి ఉంటారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.మల్లిస్వామి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# సంపాదకీయం

బుధవారం 09 మార్చి 2022

## భారత్ పై తీవ్ర ప్రభావం చూపిస్తున్న యుద్ధం

రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధంతో ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ సోమవారం 84 పైసలు పడిపోయి డాలర్‌కు ఆల్ టైమ్ కనిష్ట స్థాయి రూ. 77.01కి పడిపోయింది. రష్యా, ఉక్రెయిన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలతో ముడి చమురు ధరలను తారాస్థాయికి చేరాయని వ్యాపారులు చెప్పారు. దీని కారణంగా దేశీయ ద్రవ్యోల్బణం, విస్తృత వాణిజ్య లోటు గురించి ఆందోళనలు కూడా పెరిగాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో బలహీన ధోరణి కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌పై ప్రభావం చూపాయి. ఇంటర్‌బ్యాంక్ ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌కు రూపాయి 76.85 వద్ద ప్రారంభమైంది. ట్రేడింగ్ సమయంలో ఇది డాలర్‌కు 77.01కి తగ్గింది. ఇందులో గత ముగింపు ధరతో పోలిస్తే 84 పైసల క్షీణత నమోదైంది.అంతకుముందు శుక్రవారం రూపాయి డాలర్‌కు 23 పైసలు పడిపోయి 76.17 వద్ద ముగిసింది. ఇది డిసెంబర్ 15, 2021 తర్వాత కనిష్ఠ స్థాయి. రెలిగేర్ బ్రోకింగ్ లిమిటెడ్ కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ సుగంధ సచ్‌దేవా మాట్లాడుతూ.. అమెరికా కరెన్సీతో పోలిస్తే రూపాయి ఆల్ టైమ్ కనిష్ఠానికి పడిపోయింది. రష్యా-ఉక్రెయిన్ వివాదం మార్కెట్‌లో రిస్క్ పెంచిందన్నారు. డాలర్ ఇండెక్స్ ఈ సమయంలో 0.62 శాతం పెరిగి 99.27 స్థాయికి చేరుకుంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో అంతర్జాతీయంగా ముడి చమురు ధర భారీగా పెరిగింది. దీంతో ఈ ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడనుంది. అయితే ఇన్ని రోజులు ఎన్నికలు ఉండడంతో పెంపు నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది. అయితే సోమవారంతో ఐదు రాష్ట్రాల ఎన్నికల పర్వం ముగిసింది. రేపటి నుంచి పెట్రోల్, డీజిల్ ధరల పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. భారత్ తన అవసరాలలో అత్యధికంగా దిగుమతి చేసుకుంటుంది. దీంతో అంతర్జాతీయంగా ముడి చమురు ధర పెరిగితే దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధర పెరుగుతుంది. ప్రస్తుతం క్రూడ్? ఆయిల్ ధర బ్యారెల్?కు 125 డాలర్ల పైగా ఉంది.ప్రస్తుతం క్రూడ్? ఆయిల్ ధరలు రిరకార్డు స్థాయిలో పెరుగుతూ పోతున్నా దేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉంటున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో చమురు మార్కెటింగ్? సంస్థలు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం లేదని విశ్లేషకులు చెబుతున్నారు. దేశంలో ప్రధాన చమురు మార్కెటింగ్ సంస్థలన్నీ ప్రభుత్వాధీనంలోనివే కావడంతో.. క్రూడ్? ఆయిల్ ధరలు భారమైనా.. ఆ భారాన్ని వాహనాదారులకు బదిలీ చేయడం లేదని తెలుస్తుంది. ఎన్నికల్లో ప్రభుత్వానికి వ్యతిరేకత వస్తుందనే భయాలే ఇందుకు కారణమని నిపుణులు చెబుతున్నారు. దేశీయంగా పెట్రోల్?, డీజిల్ ధరలు రూ.15 నుంచి రూ.22 వరకు పెరగొచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ స్థాయిలో ధరలు ఒకే సారి పెంచితే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావచ్చని.. అందుకే దశల వారీగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ఉండవచ్చని భావిస్తున్నారు. అయితే ఇన్ని రోజులు ఎన్నికలు ఉండడంతో పెంపు నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది. అయితే సోమవారంతో ఐదు రాష్ట్రాల ఎన్నికల పర్వం ముగిసింది. రేపటి నుంచి పెట్రోల్, డీజిల్ ధరల పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. భారత్ తన అవసరాలలో అత్యధికంగా దిగుమతి చేసుకుంటుంది. దీంతో అంతర్జాతీయంగా ముడి చమురు ధర పెరిగితే దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధర పెరుగుతుంది. ప్రస్తుతం క్రూడ్? ఆయిల్ ధర బ్యారెల్?కు 125 డాలర్ల పైగా ఉంది.ప్రస్తుతం క్రూడ్? ఆయిల్ ధరలు రిరకార్డు స్థాయిలో పెరుగుతూ పోతున్నా దేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉంటున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో చమురు మార్కెటింగ్? సంస్థలు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం లేదని విశ్లేషకులు చెబుతున్నారు. దేశంలో ప్రధాన చమురు మార్కెటింగ్ సంస్థలన్నీ ప్రభుత్వాధీనంలోనివే కావడంతో.. క్రూడ్? ఆయిల్ ధరలు భారమైనా.. ఆ భారాన్ని వాహనాదారులకు బదిలీ చేయడం లేదని తెలుస్తుంది. ఎన్నికల్లో ప్రభుత్వానికి వ్యతిరేకత వస్తుందనే భయాలే ఇందుకు కారణమని నిపుణులు చెబుతున్నారు. దేశీయంగా పెట్రోల్?, డీజిల్ ధరలు రూ.15 నుంచి రూ.22 వరకు పెరగొచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

## పార్లమెంట్ సమావేశాల తర్వాతే రఘురామ నిర్ణయం



ఏలూరు, మార్చి 8, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యుడు రఘురామ కృష్ణరాజు వెనక్కు తగ్గారా? రాజీనామా నిర్ణయాన్ని మరోసారి వాయిదా వేసుకున్నారా? అంటే అవుననే అనిపిస్తుంది. ఆయన ఏప్రిల్ నెలలో రాజీనామా చేయనున్నారని తెలుస్తోంది. నిజానికి రఘురామ కృష్ణరాజు ఫిబ్రవరి 5వ తేదీ తర్వాత రాజీనామా చేస్తానని చెప్పారు. పలు మీడియా ఛానళ్లలో, ఆయన నిత్యం నిర్వహించే రచ్చబండ కార్యక్రమంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 5లోపు తనపై అనర్హత వేటు వేయించాలని ఆయన సవాల్ కూడా విసిరారు. రఘురామ కృష్ణరాజు ఎంపీ పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరాలనుకున్నారు. అందుకోసం బీజేపీ పెద్దలను ఢిల్లీలో పదే పదే కలిశారు. అయితే ఆయన ఎంట్రీకి బీజేపీ హైకమాండ్ ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదని తెలుస్తోంది. ముఖ్యంగా థర్డ్ ఫ్రంట్ పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ హడావిడి తర్వాత బీజేపీ హైకమాండ్ కొంత ఆలోచనలో పడినట్లు తెలిసింది. కేవలం రఘురామ కృష్ణరాజు ఒక్కడి కోసం వైసీపీని దూరం చేసుకోవడం ఎందుకని వారు ఆలోచనలో పడ్డారు. అందుకే రఘురామ కృష్ణరాజు పార్టీలో చేరికకు ఇంకా సుముఖత వ్యక్తం చేయడం లేదంటున్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు తొలి విడత ముగిసిన వెంటనే ఆయన రాజీనామా చేయాల్సి ఉంది. తొలి విడత జనవరి 31వ తేదీ నుంచి ఫిబ్రవరి 11 వరకూ జరిగాయి. అయితే బీజేపీ నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో ఆయన తన రాజీనామాను మరికొంత కాలం వాయిదా వేసుకున్నట్లు చెబుతున్నారు. జనసేనలోనైనా.... పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు రెండో విడత ఈ నెల 14వ తేదీన ప్రారంభమై ఏప్రిల్ 8వ తేదీ వరకూ కొనసాగుతాయి. ఆ తర్వాత రఘురామ కృష్ణరాజు రాజీనామా చేసే అవకాశం ఉంది. అయితే అప్పటికీ బీజేపీ తన చేరికకు అంగీకరించకపోతే జనసేనలో చేరయినా పోటీ చేస్తానని ఆయన తన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. జనసేన, బీజేపీ పొత్తు ఉన్న నేపథ్యంలో ఆ పార్టీలోనైనా చేరి ఉప ఎన్నికల్లో నరసాపురం నుంచి గెలవాలన్న పట్టుదలతో రఘురామ కృష్ణరాజు ఉన్నారు. మరి రాజీనామా ఖాయమట. ఏ పార్టీ అన్నదే ఇప్పుడు తేలని ప్రశ్న.

## మూడు పై వెనక్కి తగ్గినట్టేనా

విజయవాడ, మార్చి 8, ఇంతకీ, ఏపీ ప్రభుత్వం మనసులో ఏముంది? రాజధాని అమరావతి విషయంలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును, ప్రభుత్వం ఆమోదిస్తుందా, లేదు, మూడు రాజధానుల విధానానికే కట్టు బడి ఉంటుందా? ఇప్పుడు ఈ ప్రశ్న మరోమారు ప్రముఖంగా చర్చకు వచ్చింది. నిజమే, న్యాయస్థానం తీర్పు వచ్చిన తర్వాత కూడా, ముఖ్యమంత్రి 'మూడు' మారలేదు. అయన మౌనంగానే ఉన్నారు. కానీ' మంత్రులు, అధికార పార్టీ సీనియర్ నాయకులు, మూడు రాజధానులే మా విధానం అని ప్రకటిస్తున్నారు. పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అయితే, ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే, మూడు రాజధానుల తాజా బిల్లు ప్రవేశ పెడతామని చూచాయగా ప్రకటించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా, ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి చేసిన గవర్నర్ ప్రసంగంలో ఎక్కడా కూడా ఆ ప్రస్తావన లేదు. గడిచిన మూడేళ్లుగా పాలన వికేంద్రీకరణపైనే తమ ప్రభుత్వం దృష్టి పెట్టిందని మాత్రేమే గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తమ ప్రసంగంలో పేర్కొన్నారు. అంతేకానీ, మూడు రాజధానులకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, బొత్స, ఇతర మంత్రులు చెపుతున్న మాటను గవర్నర్'తో చెప్పించలేదు. ఆలాగే, మూడు' కు సంబందించిన తాజా బిల్లును ప్రస్తుత సమావేశాల్లో ప్రవేశ పెడుతున్నామని ఒక్క ముక్కయినా చెప్పలేదు. గవర్నర్ ప్రసంగం అంటే, గవర్నర్ సొంత ఉపన్యాసం కాదు, కాబినెట్ మోదించిన ప్రసంగ పాఠాన్నే గవర్నర్ చదివి వినిపిస్తారు. అంటే, మూడు మీద మంత్రులు ఏమి మాట్లాడినా ప్రభుత్వం ఇంకా ఒక స్థిరమైన నిర్ణయానికి రాలేదని, అందుకే గవర్నర్ ప్రసంగంలో ఆ అంశాన్ని చేర్చలేదని, దాట వేశారని అనుకోవచ్చని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఆదలా ఉంటే, గవర్నర్ ప్రసంగంపై స్పందించిన మంత్రి బొత్స సత్యనారాయణ, మూడుకు మరో ముడి వేశారు. కోర్టు తీర్పుకు కొత్త భాష్యం చెప్పారు. "2024 వరకు మన రాజధాని హైదరాబాదే. దాన్ని ఆధారంగా చేసుకునే బహుశా కోర్టులు ఆలా మాట్లాడి ఉంటాయి. ఎందుకంటే.. రాజధానిని మేం గుర్తించిన తర్వాత.. చట్టం చేసి.. పార్లమెంట్‌కు పంపి.. అక్కడ ఆమోదం పొందిన తర్వాత తెలుస్తుంది. అయితే అమరావతి, హైదరాబాద్ అని రెండు రాజధానులు లేవు. మా ప్రభుత్వం ప్రకారం అమరావతి అనేది శాసన రాజధాని మాత్రమే" అని బొత్స వ్యాఖ్యానించారు. అయితే, బొత్స సత్యనరాయణ ఏ ఉద్దేశంతో ఈ వ్యాఖ్యలు చేసినా, ఆయన వ్యాఖ్యలు కొత్త చర్చకు శ్రీకారం చుట్టాయి, నిజానికి, ఇప్పుడు హైదరాబాద్' ఉమ్మడి రాజధాని అంటే, ఎవరూ నమ్మే పరిస్థితి లేదు. అసెంబ్లీ భవనాలు సహా, హైదరాబాద్'లో ఉన్న ఉమ్మడి ఆస్తులు చాలా వరకు జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వానే తెలంగాణకు ప్రభుత్వానికి ధారాదత్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ భవనాన్ని కూల్చి వేసి, కొత్త భవనాలు కట్టుకుంటోంది. సో... హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అనుకోవడం, ఆ విధంగా ప్రకటనలు చేయడం అయితే, మంత్రి బొత్స అజ్ఞానం అయినా అవుతుంది, కాదంటే, అటూ ఇటూ ఏటూ తేల్చుకోలేక చర్చను పక్కదారి పట్టించే ప్రయత్నం అయిన కావచ్చునని పరిశీలకులు అంటున్నారు. అయితే, బొత్స వ్యాఖ్యలు ఏపీలోనే కాదు, తెలంగాణలోనూ హాట్ టాపిక్ అయ్యాయి.ఇటీవల ప్రధాని లోక్ సభలో రాష్ట్ర విభజనకు సంబంధించి చేసిన ప్రసంగాన్ని, తెరాస నాయకత్వం తెలంగాణ సెంటిమెంట్'ను రాజేసేందుకు ప్రయత్నించింది. ఇప్పుడు బొత్స ప్రకటనను కూడా అలాగే, ఉపయోగించుకున్నా ఉపయోగించుకుంటుంది, అంటున్నారు.


## పొలం పనులు చేస్తుండగా చేతికి తాకిన వస్తువు..

### ఓపెన్ చేస్తే ఫ్యూజులు ఔట్..!

కర్నూలు, మార్చి 8,కర్నూలు జిల్లాలో మరోసారి నాటు బాంబులు కలకలం రేపాయి. వీటి పేరు చెబితేనే స్థానిక రైతులు భయాందోళనకు గురవుతున్నారు. తాజాగా పత్తికొండలో ఓ రైతు పొలంలో నాటు బాంబులు దొరికాయి. ఒకే ప్రాంతంలో గత నెల రోజుల క్రితం పొలాల్లో పని చేసుకుంటున్న మహిళకు నాటు బాంబులు లభించాయి. వాటిని ముట్టుకోవడంతో అవి పేలాయి. ఈ ఘటనలో ఆ మహిళ చేతికి తీవ్ర గాయాలై, చేయిని కోల్పోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి పత్తికొండ నగరంలోని ఓ ఇంట్లో నిల్వ ఉంచిన 26 నాటు బాంబులను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పుడు మరోసారి అదే అటవీ ప్రాంతంలోని పొలాల్లో ఒక నాటుబాంబు దొరకడంతో రైతులు కలవరపడుతున్నారు. పొలాలలో నాటు బాంబు ఉండడంతో చుట్టుపక్కల రైతులు, రైతు కూలీలు భయాందోళనకు గురవుతున్నారు. రైతులు పొలాలకు వెళ్లాలంటేనే భయపడి పోతున్నారు.కొలిమి జాకీర్.. తన తల్లితో కలిసి రోజువారీ గానే పొలానికి వెళ్లగా.. నీలిరంగు కవర్ పడి ఉండటాన్ని అతని తల్లి గమనించింది. నాటుబాంబులాగా ఉందని గుర్తించి పోలీసులకు సమాచారం అందజేశారు. ఈ మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నాటు బాంబును గుర్తించి దానిని నీటిలో వేసి నిర్వీర్యం చేశారు. అదే ప్రాంతంలోని పొలాల్లో రెండుసార్లు నాటు బాంబులు లభ్యం కావడంతో రైతులు హడలిపోతున్నారు. వన్యప్రాణులను చంపడానికి బాంబులు పెట్టారా లేక ఎవరినైనా చంపడానికి బాంబులు పెట్టారా అనేది తెలియాల్సి ఉంది.

## వెంకన్నకు పెరుగుతున్న ఆదాయం

తిరుమల, మార్చి 8, (న్యూస్ పల్స్)రెండేళ్ల క్రితం వెలుగులోకి వచ్చిన కరోనా ప్రభావం మానవజీవితాలపైనే కాదు.. ప్రముఖ పుణ్యక్షేత్రాలపై కూడా తీవ్రంగా పడింది. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతిని దేశ, విదేశాల భక్తులు భారీగా దర్శించుకునేవారు. రోజూ కోనేటిరాయుడివాడి కొండపై భక్తులతో రద్దీగా ఉండేది. అయితే కరోనా వైరస్ వ్యాప్తి కట్టడి కోసం చేపట్టిన నివారణ చర్యల్లో భాగంగా శ్రీవారి దర్శనానికి కూడా పరిమితులు విధించారు. దీంతో స్వామివారిని దర్శించుకునే భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది. దీంతో స్వామివారి ఆదాయం కూడా తగ్గిపోయింది. అయితే కరోనా వ్యాప్తి నెమ్మదిస్తున్న నేపథ్యంలో తిరుమల స్వామివారి దర్శనానికి నిబంధనలను సడలిస్తూ.. భక్తులకు అనుమతిస్తున్నారు. దీంతో ఇప్పుడిప్పుడే తిరుమల గిరులపై భక్తుల సందడి మొదలైంది. ఈ నేపథ్యంలో ఆదివారం కొన్ని నెలల తర్వాత భారీగా హుండీ ఆదాయం లభించిందని టీటీడీ పేర్కొంది.



తిరుమలలోని శ్రీవారిని ఆదివారం ఒక్కరోజు 61,052 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరికి 27, 500 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. వడ్డికాసుల వాడికి భక్తులు సమర్పించిన కానుకల ద్వారా? శ్రీవారి హుండీ ఆదాయం రూ. 4.57 కోట్లు వచ్చిందని టీటీడీ అధికారులు వెల్లడించారు. మరోవైపు స్వామివారిని సామాన్య భక్తులకు మరింత చేరువడానికి టీటీడీ చైర్మన్ శ్రీ వైవి సుబ్బారెడ్డి అనేక చర్యలు చేపడుతున్నారు. టీటీడీ సిబ్బందికి పలు సూచనలు చేస్తున్నారు.

## ఏపీలో షర్మిల వదిలిన బాణం...

విజయవాడ, మార్చి 8, చేసే పనులన్నీ అలానే ఉన్నాయి.. ఆ మీటింగ్‌లన్నీ ఆయనకు వ్యతిరేకంగానే ఉన్నాయి.. అదే విషయం మీడియా కోడైకూస్తే మాత్రం.. కాదు కాదు.. నాకు రాజకీయాలతో సంబంధం లేదు.. ఏపీలో కొత్త పార్టీ పెట్టట్లేదంటూ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు బ్రదర్ అనిల్‌కుమార్. అదే ఆయనే.. షర్మిల ఆయన. మరి, అలాంటి ఉద్దేశ్యమే లేనప్పుడు.. మదిలో ఎలాంటి దురుద్దేశ్యం అస్సలే లేనప్పుడు.. మరి మీమానాన మీరొచ్చి.. ఆ సువార్త సభలేవో పెట్టుకొని.. చర్చిల్లో ప్రార్థనలు చేసుకొని వెళ్లిపోవచ్చుగా! ఎవరూ ఏమీ అనుమానించే వాళ్లు కాదుగా! ప్రజలంతా తమ మానన తాము మాడిపోయిన మసాలా దోస తింటుంటే.. ఈ బ్రదర్ గారొచ్చి.. బిగ్ బ్రదర్‌లాంటి ఉండవల్లిని కలిసే. అలా కలిస్తే మీడియా ఊరుకుంటుందా? కనీసం అక్కడితోనైనా ఆగారా? లేదే. లేటెస్ట్‌గా విజయవాడ వచ్చి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ సంఘాల నేతలతో గంటల తరబడి చర్చలు జరిపే. ఎప్పుడూ లేనిది బ్రదర్ అనిల్.. ఏపీలో ఇలా యాక్టివ్ మీటింగ్స్ పెడుతుంటూ.. అందులోనూ పొలిటికల్ టచ్ ఉన్న వారితోనే భేటీలు జరుపుతుంటే.. ఇంత స్పష్టంగా నిప్పు రాజకుంటుంటే.. పొగ రాకుండా ఎలా ఉంటుంది? కొత్త పార్టీ చర్చ జరగకుండా ఎలా ఉంటుంది? ఇటీవల బ్రదర్ అనిల్ రాజమండ్రి ఎందుకొచ్చారు? ఉండవల్లితో క్రీస్తు గురించి చర్చించడానికొచ్చారా ఏంది? వాళ్లిద్దరి మధ్య మత ప్రచార మంతనాలు జరిగే అవకాశమే లేదుగా! మరెందుకు ఉండవల్లిని అనిల్ కలిసినట్టు? ఏపీ రాజకీయాల్లో మేథావిగా ముద్రపడిన ఉండవల్లి.. ఇటీవల జగన్‌పై, వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. పైగా ఆయన వైఎస్సార్ వీరవిధేయుడు. అలాంటి ఉండవల్లిని అనిల్ కలవడం వెనుక పొలిటికల్ ఇంట్రెస్ట్ లేకుండా ఎలా ఉంటుంది?ఇక, బెజవాడలో అలా కుల-మతాల వారీగా సమావేశాలు పెట్టడం రాజకీయం కాదా? అందులోనూ, జగన్‌కు, వైసిపికి వ్యతిరేకంగా ఉంటున్న వర్గాలతో భేటీ జరిపి.. ఆ మీటింగ్‌లో జగన్‌కు వ్యతిరేకంగా మాట్లాడి.. మాట్లాడించి.. జగన్ తమకు అన్యాయం చేశాడని, తమను పట్టించుకోవడం లేదని చెప్పించి.. తీరా ఆ వివరాలన్నీ బయటకు రావడంతో.. అబ్బే.. అది జస్ట్ ఫార్మల్ మీటింగ్.. రాజకీయం లేదు.. కొత్త పార్టీ లేదంటూ.. ప్రెస్‌నోట్ రిలీజ్ చేస్తే.. జనాలేమైనా వెర్రిపప్పలు అనుకుంటున్నారా.. మిస్టర్ అనిల్?.. అంటున్నారు. ఏదో జరుగుతోంది. అది జగన్‌కు యాంటీగానే అని పక్కాగా తెలుస్తోంది. మరి, ఎందుకీ డొంక తిరుగుడు? అవును, మేం ఏపీలో కొత్త పార్టీ పెట్టబోతున్నాం.. జగన్‌ను దెబ్బ తీయబోతున్నాం.. అని చెప్పేయొచ్చుగా? ధైర్యం లేదా? బావ అంటే భయమా? అని అంటున్నారు జనాలు.షర్మిల.. జగనన్నపై ఎప్పటినుంచో రగిలిపోతున్నారు. తనను కరివేపాకులా.. వదిలేసిన అన్నపై కసి తీర్చుకోవాలని చూస్తున్నారు. ఆస్తులు పంచకుండా.. రాజకీయాల్లో వాటా ఇవ్వకుండా.. ఇంటికే పరిమితం చేద్దామని చూసిన అన్నపై ప్రతీకారం కోసం ఎదురు చూస్తున్నారు. ముందు అన్నపై అలిగొచ్చి.. తెలంగాణలో తన సొంత రాజకీయం చేయాలనుకున్నారు. ఏపీని వదిలేసినా.. జగనన్న తనను అవమానించడం.. చీప్‌గా చూడటం మానకపోవడంతో.. తెలంగాణలో కాదు.. అన్నకు బుద్ధి చెప్పాలంటే ఏపీలో ఎంట్రీ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు చెల్లి షర్మిల అంటున్నారు. ఇప్పటికే తెలంగాణలో తాను పార్టీ పెట్టేశాను కాబట్టి.. ఏపీలో అనిల్‌తో కొత్త పార్టీ ప్రారంభించాలా? లేక, తానే స్వయంగా అన్నపై పోరాడాలా? తాను మరోసారి రోడ్డెక్కితే ఫలితం ఎలా ఉంటుంది? తనకు ఏ మేరకు లాభం? జగనన్నకు ఎంత నష్టం? ఇలా.. పలురకాలుగా రాజకీయ మథనం చేస్తున్నారు షర్మిల. అందులో భాగమే.. షర్మిల వదిలిన బాణమే.. బ్రదర్ అనిల్‌కుమార్ అంటున్నారు. ఉండవల్లితో భేటీ కానీ.. వివిధ సంఘాలతో చర్చలు కానీ.. జగనన్నపై షర్మిల-అనిల్‌లు చేయబోయే రాజకీయ యుద్ధానికి ముందస్తు కసరత్తు అని విశ్లేషిస్తున్నారు. కాదు.. అలాంటిదేమీ లేదు.. అనే రొటీన్ డైలాగ్స్‌ను ఎవరూ నమ్మరు బ్రదర్! జనాలు అంత అమాయకులేమీ కాదు అనిల్!!

## తగ్గుతున్న ఎరువుల వినియోగం

విజయవాడ, మార్చి 8,రాష్ట్రంలో రైతుల ఎరువుల వినియోగం తగ్గుతోంది. ఖరీఫ్‌లో ఈ ధోరణి కనిపించగా రబీలో ఇంకా ఎక్కువైంది. ఖరీఫ్, రబీ కలుపుకొని మునుపటి ఏడాది కంటే ఈ మారు దాదాపు 8.36 లక్షల టన్నుల సేల్స్ తగ్గాయి. ఖరీఫ్‌లో 2.78 లక్షల టన్నులు తగ్గగా రబీలో ఇప్పటి వరకు 5.58 లక్షల టన్నుల వినియోగం తగ్గింది. కాంప్లెక్స్, డిఎపి ఎరువుల ధరలు విపరీతంగా పెరగడం, సాగు విస్తీర్ణం తగ్గడం, అదునుకు సరఫరా లేకపోవడం, కరువు, తుపాన్ల వంటి విపత్తులు... ఎరువుల వాడకం తగ్గడానికి కారణాలుగా చెబుతున్నారు. ధరల పెరుగుదల వల్ల ఎరువుల వినియోగం తగ్గడం సాగులో విపరీత పరిణామాలకు దారితీస్తుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఎరువుల వాడకంలో సమతౌల్యం (బ్యాలెన్స్) దెబ్బతినడం వల్ల భూసారంలో విపరీత మార్పులు సంభవిస్తాయని, ఈ పరిణామం పర్యావరణానికి కూడా హాని కలిగిస్తుందని ఆందోళన చెందుతున్నారు. శాస్త్రీయంగా చేసిన సిఫారసులకనుగుణంగా నత్రజని, ఫాస్పేట్, పొటాష్ సమపాళ్లలో అవసరానికనుగుణంగా పంటలకు అందకపోతే దిగుబడులు గణనీయంగా పడిపోతాయని చెబుతున్నారు. ఎరువుల వాడకం తగ్గుదల సాగు సంక్షోభానికి సంకేతంగా అభివర్ణిస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రకృతి, సేంద్రీయ సాగు వల్ల రసాయన ఎరువుల వాడకం తగ్గిందనే వాదనల్లో పస లేదంటున్నారు. 2021-ఖరీఫ్‌లో ఎరువుల వాడకం తగ్గుదల మొదలైంది. అంతకుముందు ఖరీఫ్ కంటే యూరియా 1.12 లక్షల టన్నులు, ఎంఒపి 22 వేల టన్నులు, కాంప్లెక్స్ 83 వేల టన్నులు, ఇతర ఎరువులు 32 వేల టన్నులు తగ్గాయి. మొన్న ఖరీఫ్‌లో డిఎపి దొరక్క రైతులు ఎన్నెన్ని ఇబ్బందులు పడ్డారో చూశాం. అలాంటి డిఎపి సేల్స్ సైతం 33 వేల టన్నులు తగ్గాయి. ఎరువులు అందుబాటులో ఉన్నప్పటికీ అమ్మకాలు తగ్గాయని సర్కారు నొక్కివక్కాణిస్తోంది. ఒక్క ఎస్‌ఎస్‌పి మాత్రం స్వల్పంగా ఐదు వేల టన్నుల అమ్మకాలు పెరిగాయి. ముందటి ఖరీఫ్ కంటే ఈ తడవ 2.45 లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది.రబీ దాదాపు ముగింపుదశకు రాగా మార్చి 3 నాటికి చూసుకుంటే 2020-21 రబీ కంటే 2021-22 రబీలో ఏకంగా 5.58 లక్షల టన్నుల ఎరువుల సేల్స్ తగ్గాయి. అత్యధికంగా కాంప్లెక్స్ 2.06 లక్షల టన్నులు, యూరియా 1.38 లక్షల టన్నులు, ఎంఒపి 1.04 లక్షల టన్నులు, డిఎపి 42 వేల టన్నులు, ఇతర ఎరువుల సేల్స్ 74 వేల టన్నులు తగ్గాయి. ఒక్క ఎస్‌ఎస్‌పి మాత్రం 9 వేల టన్నులు పెరిగింది. నిన్న మొన్నటి వరకు కొన్ని ప్రాంతాల్లో యూరియా కొరత నెలకొంది. అయినప్పటికీ యూరియా సేల్స్ గతం కంటే తగ్గాయి. గత ఖరీఫ్ కంటే ఈ ఏట 3.82 లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది. ఆ రకంగా చూసినా ఎరువుల వినియోగం గణనీయంగా తగ్గినట్లేనని అంచనా వేస్తున్నారు.

## అసెంబ్లీలోమైనారిటీ సబ్ ప్లాన్ ను ప్రవేశపెట్టి ఆమోదించాలి

### -కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుల డిమాండ్

బద్వేలు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికాంగ్రెస్ ప్రభుత్వంలో మైనార్టీలకునాలుగు శాతం రిజర్వేషన్ తో సహా అందించిన జనరంజక పాలనలో, ఐదు శాతం కూడా సుపరిపాలననువైకాపాప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీలకుఅందించలేదని కాంగ్రెస్పార్టీఇన్చార్జిఎల్పిఅల్లాబకష్అన్నారు. ఆదివారం తమ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డగా జగన్ మోహన్ రెడ్డిని మైనారిటీలైన మేము ఎప్పుడూ గౌరవిస్తామని, ఆయన చేసే ప్రజావ్యతిరేక పాలనా విధానాన్నికాంగ్రెస్ పార్టీకినచ్చదుఅన్నారు.రాష్ట్రంల మూడేళ్ళ వైసీపీ పరిపాలనలో ముస్లిం మైనార్టీలకు చేసింది ఏమీ లేదన్నారు.జగన్ రెడ్డి తన పాదయాత్ర లోమైనారిటీలకుఇచ్చిన హామీలనునెరవేర్చకపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. గత పది నెలల ముందు కంటితుడుపు చర్యగా బడ్జెట్లో పేరుకు మాత్రమే ముస్లిం మైనార్టీల కు ఎక్కువ నిధులు కేటాయించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.ఈ రాష్ట్ర మైనార్టీల పైన జగన్ మోహన్ రెడ్డి కి ప్రేమాను రాగాలుంటే అది నిరూపించుకోవడానికి మంచి అవకాశం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. నేడు 7వ తేదీ నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ముస్లిం మైనార్టీ సబ్ ప్లాన్ ను ప్రవేశపెట్టి ఆమోదించి ఈ రాష్ట్ర మైనార్టీ లపైన సీఎం కున్నచిత్తశుద్ధిని నిరూపించు కోవాలనిఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఖదీర్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఖాదర్ వలీ, కాంగ్రెస్ మైనార్టీ నేతలు తాజుద్దీన్,షేక్ షావలి పాల్గొన్నారు.

# జస్టిస్ ఫర్ పిఆర్సి' నినాదంతో ఆందోళన

విజయవాడ, మార్చి 8, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు 27 శాతం ఫిట్మెంట్, హెచ్ఆర్ఏ, సిసిఏతోపాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై ఏడాదికి అయ్యే అదనపు వ్యయం రూ. 3,181 కోట్లని అశుతోష్ మిశ్రా కమిషన్ స్పష్టం చేసిన నేపథ్యంలోనైనా సర్కారువారు అసలు నిజాలు వెల్లడిస్తారా? జెఏసి నాయకులతో చర్చల సందర్భంగా మంత్రులు, ఉన్నతాధికార్లు, సర్కారుపై రూ.11,577 కోట్లు అదనపు వ్యయమని చెప్పిన మాటలపై పెద్దలు ఇప్పుడేమంటారు? ఇప్పటికైనా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి పిఆర్సిని రివైజ్ చేస్తారా? సర్కారు తన తప్పును సరిదిద్దుకుంటుందా? ఉన్నట్టుండి శనివారం రాత్రి బాగా పొద్దుపోయాక అశుతోష్ మిశ్రా కమిషన్ నివేదికను వెబ్సైట్లో ఎందుకు పెట్టారు? ప్రభుత్వంతో జరిపిన చర్చల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల వాదన సబబైనదని పిఆర్సి నివేదిక నిర్ధారించిన నేపథ్యంలో వారి భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉంటుంది? ఇటువంటి అనేక ప్రశ్నలు, సందేహాలు అనేకం తలెత్తుతున్నాయి.అశుతోష్ మిశ్రా కమిషన్ నివేదికను గుట్టుచప్పుడు కాకుండా శనివారంనాడు రాత్రి తొమ్మిది గంటల తరువాత సిఎఫ్ఎంఎస్ వెబ్సైట్లో ప్రచురించడానికి కారణం లేదా కారణాలేమిటని పలువురు చర్చించుకుంటున్నారు. పిఆర్సి జిఓలు ఇచ్చాక ఆ నివేదికను బయటపెడతామని చర్చల సందర్భంలోనే సర్కారు చెప్పింది కనుక అలా చేసిందని ఒక వివరణ. అశుతోష్ మిశ్రా కమిషన్ నివేదికను హైకోర్టుకు సమర్పిస్తామని ప్రభుత్వం అంగీకరించింది కాబట్టి అదేదో బహిరంగంగానే చేస్తే సరిపోతుంది కదా అని ఇలా ప్రకటించిందని కొందరంటారు. ఇప్పటికే పిఆర్సి విషయంలో అసంతృప్తిగా ఉన్న ఉపాధ్యాయులు, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులూ ఆందోళనను వివిధ రూపాల్లో కొనసాగిస్తున్నారు. దశలవారీ ఉద్యమం తరువాత మార్చి 4న విజయవాడ ధర్నా చౌక్లో ఎంఎల్సిలు దీక్ష చేశారు. అది మరింత ఉధృతం కాకముందే సర్కారు స్పందించింది అనిపించడానికి ఆ నివేదికను బయటపెట్టారని ఇంకొందరి అంచనా. అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలు సోమవారం నుండి జరగనున్న నేపథ్యంలో ముఖ్యంగా కౌన్సిల్లో పిడిఎఫ్, ఇతర సభ్యులూ నిలేస్తారు కనుక ముందుగానే ప్రభుత్వం నివేదికను వెల్లడించిందని ఇంకొందరంటున్నారు. ఏది ఏమైనా చాలా కాలంగా ఎదురు చూస్తున్న పిఆర్సి నివేదిక ఇప్పటికి అందుబాటులోకి రావడం మంచిదే !అశుతోష్ మిశ్రా నివేదికను బయటపెట్టాలని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు పదే పదే అడిగాయి కనుక దాన్ని వెబ్సైట్లో పెట్టాం. జీత భత్యాల విషయంలో ఇప్పటికే జిఓలు ఇచ్చేశాం. అని సర్కారు చేతులు దులుపుకోవచ్చు. కాని, ఫిట్మెంట్, హెచ్ఆర్ఏ, సిసిఏ మాత్రమేగాక ప్రస్తుతం ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సర్వీసు కండిషన్లు, వివిధ స్థాయిల్లో కొత్త రిక్రూట్మెంట్ ఎలా జరగాలి– ముఖ్యంగా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వంటి అంశాల్లో కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. ఆర్థిక విషయాలపై సర్కారు జిఓలిచ్చింది కాని మిగతా వాటిపై తన వైఖరేమిటో వెల్లడించలేదు. అలాగే వివిధ గ్రేడ్ల సర్దుబాట్లు అంటే కొన్ని పోస్టులకు తగ్గించడం, ఇంకొన్ని పోస్టులను పై గ్రేడ్కు సిఫార్సు చేయడం వంటివీ ఉన్నాయి. సిఎస్ అధ్వర్యాన ఏర్పడిన అధికారుల కమిటీ ప్రధానంగా ఆర్థిక అంశాలపైనే దృష్టి పెట్టిందనీ ఇటువంటి విషయాల్లో తేడాలున్నాయని నిపుణులు అంటున్నారు. పిఆర్సి సిఫార్సుల అమలులో వచ్చిన ఇబ్బందులను సవరించడానికి ఎనామలీస్ కమిటీని నియమించి, సంబంధిత తరగతి ఉద్యోగ ఉపాధ్యాయ ప్రతినిధులతో చర్చల అనంతరం వాటిని పరిష్కరిస్తూ కొత్త జిఓలివ్వడం ఎప్పటినుండో వస్తున్న ఆనవాయితీ. అయితే, ఇప్పుడు నియమించనున్న ఎనామలీస్ కమిటీ ఇప్పటికే జారీ చేసిన జిఓల అమలుకే పరిమితమవుతుందా లేక పిఆర్సి సిఫార్సులలో ముఖ్యంగా విధాన సంబంధ అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటుందా అన్నది వేచి చూడాలని ఇంకొందరు అంటున్నారు. ఏమైనా 27 శాతం ఫిట్మెంట్తో పిఆర్సిని రివైజ్ చేయడానికి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు పున:ప్రారంభించి తన పొరపాట్లను సరిదిద్దుకోవడం సర్కారు ముందున్న ఉత్తమ మార్గంమధ్యంతర భృతిగా చెల్లించిన 27 శాతానికి తగ్గకుండా ఫిట్మెంట్ ఇవ్వాలని తొలినుండీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అశుతోష్ మిశ్రా కమిషన్ కూడా అంతే సిఫార్సు చేయడం ద్వారా ఆ డిమాండ్ సహేతుకమైనదని నిర్ధారణ అయ్యింది. అలాగే హెచ్ఆర్ఏ శ్లాబులు, శాతాలపై కమిషన్ సిఫార్సులు జెఏసి డిమాండ్లకు దగ్గరగా ఉన్నాయి. కాబట్టి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఉద్యమం ధర్మ సమ్మతమైనదనీ, వారి డిమాండ్లు గొంతెమ్మ కోర్కెలు కాదని తేలిపోయింది. ఇప్పటికే 'జస్టిస్ ఫర్ పిఆర్సి' నినాదంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు సాగిస్తున్న ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోవడానికి సానుకూల నేపథ్యం ఏర్పడింది. పిఆర్సి రివైజ్ చేయాలన్న ఉద్యమానికి అశుతోష్ మిశ్రా కమిషన్ సిఫార్సులు ఉత్ప్రేరకాలు. పోరుబాటే విజయ సాధన మార్గం !

## కాంగ్రెస్ లో కొత్త ఊపు...



వరంగల్, మార్చి 8, (న్యూస్ పల్స్)ఏదో టీఆర్ఎస్–బీజేపీల మధ్యే పెద్ద వార్ జరుగుతున్నట్లు తెలంగాణ రాజకీయాలు నడుస్తున్నట్లు కనిపిస్తున్న విషయం తెలిసిందే?అసలు తెలంగాణలో ఆ రెండు పార్టీలే ఉన్నట్లు పోరు క్రియేట్ చేశారు?ఇటు ఏమో బీజేపీ..టీఆర్ఎస్ని టార్గెట్ చేయడం?అటు టీఆర్ఎస్ సైతం..బీజేపీని టార్గెట్ చేయడం. ఇలా చేయడం వల్ల కాంగ్రెస్ కనబడకుండా పోయింది. అంటే కాంగ్రెస్ పని అయిపోయిందనే విధంగా రాజకీయం నడిపారుకానీ ఎంత రాజకీయం నడిపిన సరే..తెలంగాణలో టీఆర్ఎస్ తర్వాత బలంగా ఉన్నది కాంగ్రెస్ పార్టీ అని అందరికీ అర్థమవుతుంది?ఆ పార్టీకి క్షేత్ర స్థాయిలో ఊహించని బలం ఉందని తెలుస్తోంది?చాలా నియోజకవర్గాల్లో టీఆర్ఎస్కు పోటీగా కాంగ్రెస్ ఉంది. పైగా ఇటీవల రేవంత్ రెడ్డి సైతం దూకుడుగా రాజకీయం చేయడం మొదలుపెట్టారు?తనదైన శైలిలో రాజకీయం చేస్తూ?కాంగ్రెస్కు కొత్త ఊపు తీసుకురావడానికి చూస్తున్నారు. అలాగే సీనియర్ల అసంతృప్తికి కూడా చెక్ పెట్టేస్తున్నారని తెలుస్తోంది..ఇటీవల జగ్గారెడ్డి అంశం ఏ విధంగా హైలైట్ అయిందో తెలిసిందే..అయితే ఇప్పుడు జగ్గారెడ్డి అంశాన్ని సైలెంట్ చేశారు.పూర్తిగా బలోపేతంపైనే ఫోకస్ పెట్టారు?అసలు ఇక్కడ చెప్పుకోవాల్సిన విషయం ఏంటంటే..కాంగ్రెస్ పని అయిపోయిందని ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు గాని?అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీ సుమారు 40 లక్షల సభ్యత్వ నమోదు చేసుకోవడం అందరినీ ఆశ్చర్యపరించిందని చెప్పొచ్చు..అసలు ఇన్ని సభ్యత్వాలు అవుతాయని కాంగ్రెస్ నేతలే ఊహించలేదని చెప్పొచ్చు..కానీ రేవంత్ రెడ్డి దీనిపైనే ఫోకస్ పెట్టి పనిచేస్తున్నారు. ఇటీవల కూడా సభ్యత్వం ఉన్నవారికి అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యత ఇస్తామని చెప్పిన విషయం తెలిసిందే.అలాగే సభ్యత్వాలు నమోదైన నియోజకవర్గాలపై రేవంత్ స్పెషల్ గా ఫోకస్ పెట్టి పనిచేయిస్తున్నారు..అవసరమైతే నేతలకు క్లాస్ కూడా పీకుతున్నారు. అసలు కాంగ్రెస్లో పూర్తిగా మార్పులు తీసుకొస్తున్నారు?ఇదే ఊపుతో ముందుకెళితే కాంగ్రెస్ సత్తా చాటే అవకాశాలు కూడా ఉన్నాయి. కాంగ్రెస్కు 80 లక్షల ఓట్లు వస్తే 90 అసెంబ్లీ సీట్లు సాధిస్తామని రేవంత్ అంటున్నారు. చూడాలి మరి రానున్న రోజుల్లో కాంగ్రెస్ ఏ మేర ప్రజా మద్ధతు పొందుతుందో.

## ఫిబ్రవరిలో ఖాళీగా డ్యామ్

కాకినాడ, మార్చి 8, ప్రాజెక్టుల్లోకి రికార్డు స్థాయిలో వరద నీరు వచ్చినా రాష్ట్రంలోని ప్రాజెక్టుల కింద ఆయకట్టుకు నీరందించలేని స్థితిలో ప్రాజెక్టుల నిర్వహిస్తున్న తీరు పట్ల రైతులు మండి పడుతున్నారు. రాష్ట్రంలో ఎక్కువ ఆయకట్టు వున్న కృష్ణానదీ పరివాహక ప్రాజెక్టుల్లోకి ఈ ఏడాది పెద్దఎత్తున నీరు వచ్చింది. శ్రీశైలం డ్యామ్లోకి ఏకంగా 1088 టీఎంసీల నీరు వచ్చింది. అయినా ఫిబ్రవరి నెలలోనే డ్యామ్ ఖాళీ అయిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి, కెసి కెనాల్, తెలుగుగంగ కాల్వల కింద వున్న ఆయకట్టుకు నీరు అందక పైర్లన్నీ వాడిపోతున్నాయి.ప్రస్తుతం పత్తి, మిరప, వరి,మినుము, జొన్న తదితర పంటలకు తక్షణ నీటి ఆవశ్యకత వుంది. హంద్రీనీవా సుజల స్రవంతి కింద అనంతపురం, కర్నూలు జిల్లాలో దాదాపు 50 వేల ఎకరాల్లో పంటలు తడుల కోసం ఎదురు చూస్తున్న పరిస్థితి వుంది. కెసి కెనాల్కు తుంగభద్ర డ్యామ్ నుండి సుంకేసుల ద్వారా నీరు వస్తున్నా.. చివరి పొలాలకు అందడం లేదు. తెలుగుగంగకు కూడా నీరు ఇచ్చే పరిస్థితి లేదు. ముందు చూపు లేకుండా వెలుగోడు రిజర్వాయర్ను ఖాళీ చేసినందునే ఈ దుస్థితి. గతంలో ఎన్నడూ లేని విధంగా నవంబర్, డిశంబర్లో కూడా శ్రీశైలంలోకి వరద నీరు రావడంతో ఈ ఏడాది సాగునీటి కష్టాలకు తెరపడుతుందని చాలా ప్రాంతాల్లో రబీ కింద ఆరుతడి పంటలను సాగుచేశారు. రెండేళ్ల క్రితం వరకు మార్చి చివరి వారం దాకా హంద్రీనీవా కాలువలకు నీరు అందించిన నేపథ్యముంది. దీంతో ఈ ఏడాది వరద నీరు ఎక్కువగా వచ్చినందున రబీసాగుకు ఎలాంటి డోకా వుండదని రైతులు పైర్లు విస్తారంగా సాగు చేశారు. కెసి కెనాల్ కింద కొన్ని చోట్ల వరి నాట్లూ వేశారు. అయితే ముందు చూపు లేకుండా తెలగాణా రాష్ట్ర ప్రభుత్వం శ్రీశైలంలో విధ్యుత్ ఉత్పత్తి చేయడంతో దిగువకు వృధాగా నీరు తరలిపోయిన సంగతి తెలిసిందే. శ్రీశైలం డెడ్ స్టోరేజ్ 834 అడుగులతో 54 టిఎంసిలు కాగా ఇపుడు ప్రస్తుతం శ్రీశైలంలో 803 అడుగులతో కేవలం

30 టిఎంసిల నీరు మాత్రమే వుంది. గత ఏడాది ఇదే సమయానికి శ్రీశైలంలో దాదాపు వంద టిఎంసిలు వుంటే ఈ ఏడాది బాధ్యతా రాహిత్యంగా మొత్తం శ్రీశైలం డ్యామ్ను ఖాళీ చేయడంతో శ్రీశైలం నీటితో వున్న ఆయకట్లు మొత్తం సంక్షోభంలోకి పోయింది. రాయలసీమ జిల్లాలకు సాగునీరే కాదు తాగునీటిని అందించే కీలకమైన శ్రీశైలం డ్యామ్ ఖాళీ అవడంతో రబీ కింద వేసిన పంటలతో పాటు రానున్న వేసవి తాగునీటి అవసరాలకు తీవ్రమైన ముప్పు కానుంది ముందు చూపు లేకుండా శ్రీశైలం డ్యామ్ను ఖాళీ చేయడంతో ఈ సమస్య ఉత్పన్నం అయ్యింది. ఇప్పటికే హంద్రీనీవా కింద వున్న పంటలను పరిరక్షించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాం. తుంగభద్ర డ్యామ్లో నీటి లభ్యత బాగా వున్నందున కర్నాటక ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించి హంద్రీనీవాకు, కెసి కెనాల్కు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలి.

## గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ నేలమట్టం

హైదరాబాద్ మార్చి 8, (న్యూస్ పల్స్) కొత్త పేట్ ఫ్రూట్ మార్కెట్ దగ్గర ఉద్రిక్తత ఏర్పడింది. మార్కెట్ ను వైద్యారోగ్య శాఖ స్వాధీనం చేసుకుంది. ఈ రోజు తెల్లవారుజాము నుంచే మార్కెట్ కూల్చివేతను ప్రారంభించింది. గత 160 రోజులుగా వ్యాపారులు చేస్తున్న ప్రయత్నాలకు అధికారులు గండికొట్టారు. హైకోర్టు ఉత్తర్వులను సైతం లెక్క చేయకుండా ఫ్రూట్ మార్కెట్ ను కూల్చివేశారు. గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ తెరవాలంటూ మార్కెటింగ్ శాఖకు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ నెల 4వ తేదీన ఫ్రూట్ మార్కెట్ ను అధికారులు తెరిచిన విషయం తెలిసిందే. ఇంతలోనే మూడు రోజులు గడవక ముందే మార్కెట్ ను కూల్చివేతలు చేపట్టారు. మార్కెట్ ఉన్న స్థలంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అర్ధరాత్రి హైడ్రామా గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్ వద్ద అర్ధరాత్రి హైడ్రామా నెలకొంది. మార్కెట్ మూసివేసేందుకు అధికారులు రావడంతో వ్యాపారులు అడ్డుకున్నారు. దీంతో పోలీసు బందోబస్తు నడుమ మార్కెట్ ను స్వాధీనం చేసుకున్నారు. మార్కెటింగ్ శాఖ అధికారులు ఫ్రూట్ మార్కెట్ కూల్చివేతలు చేపడుతున్నారని తెలుసుకున్న వ్యాపారులు భారీగా తరలివచ్చారు. కూల్చివేతలను అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో పోలీసులు లాఠీఛార్జి చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. ఉదయం 4 గంటల నుండి కూల్చివేతలు ప్రారంభించిన అధికారులు తెల్లవారేసరికి ఫ్రూట్ మార్కెట్టును నేలమట్టం చేశారు. 1986లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ప్రజల కోసం 18 ఎకరాల విస్తీర్ణంలో

### అడ్డుకున్న వ్యాపారస్థులు..పోలీసుల రంగప్రవేశం

గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్ ను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి రైతులు, వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు ఇక్కడే తమ వ్యాపారులు కొనసాగిస్తున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం అనేకసార్లు ఫ్రూట్ మార్కెట్ ను ఇక్కడి నుంచి తరలించేందుకు ప్రయత్నిస్తూ వస్తుంది. 2020 లో మార్కెట్ ను కోహెడకు తరలించింది. అక్కడ ఎటువంటి సదుపాయాలు ఏర్పాటు చేయకపోవడంతో అప్పట్లో కురిసిన భారీ వర్షాలకు తాత్కాలికంగా వేసిన షెడ్లు నేల కూలాయి. దీంతో తిరిగి ఫ్రూట్ మార్కెట్ ను గడ్డి అన్నారం కి తరలించారు. ఇక గత ఏడాది ఏప్రిల్ నెలలో గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్ ను కోహెడకు తరలించి ఆ స్థలంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని రాష్ట్ర మంత్రులు నిర్ణయించారు. అప్పటి నుంచి మార్కెట్ ను తరలించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తూ.. చివరికి మార్కెట్ ను పూర్తిగా మూసివేశారు. దీంతో వ్యాపారులు తమకు కోహెడలో పూర్తి సౌకర్యాలు కల్పించకుండా తరలిస్తున్నారంటూ హైకోర్టును ఆశ్రయించారు. చివరికి హైకోర్టు ఫ్రూట్ మార్కెట్ ను తెరవాలంటూ వ్యాపారులకు అనుకూలంగా ఉత్తర్వులు ఇచ్చింది. ఏప్రిల్ 6 వరకు ఫ్రూట్ మార్కెట్ కొనసాగాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హై కోర్టు ఉత్తర్వులతో ఈ నెల 4న మార్కెట్ ను తెరిచిన అధికారులు మూడు రోజులు తిరగకుండానే హై కోర్టు ఉత్తర్వులని లెక్క చేయకుండా రాత్రికి రాత్రే కూల్చివేతలు చేపట్టడం అందరిని విస్మయానికి గురిచేసింది.

## మహిళ సజీవదహనం

కావలి మార్చి 8, (న్యూస్ పల్స్)కేవలి పట్టణ తెల్లవారుజామున ఒక్కసారి ఉలిక్కిపడింది.శివారు ప్రాంతంలో దారుణం ఘటన చోటు చేసుకుంది.జాతీయ రహదారికి పక్కన ఓ ప్రైవేట్ లేఅవుట్ లో మహిళను గుర్తుతెలియని దుండగులు సజీవ దహనం చేశారు. వివరాల్లోకి వెళితే నెల్లూరు జిల్లా కావలి పట్టణం గగుర్పొడిచే వార్తతో ఒక్కసారిగా ఉలిక్కి పడింది. శివారు ప్రాంతం వెంకయ్య గారి పాలెం ప్రైవేట్ లేఔట్ లో ఓ మహిళను గుర్తుతెలియని దుండగులు సజీవ దహనం చేశారు. విషయం తెలుసుకున్న అడిషనల్ ఎస్పీ దేవరకొండ ప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ దేవరకొండ ప్రసాద్ పాత్రికేయులతో మాట్లాడారు. మంగళవారం ఉదయం కల్లు గీత కై వచ్చిన కార్మికుడు మహిళను సజీవ దహనం చేశారు సమాచారం ఇచ్చాడు అన్నారు. సుమారు 35 సంవత్సరాల వయస్సు గల మహిళను ఎక్కడో చంపి ఇక్కడ దహనం చేసినట్టుగా అనుమానిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి విచారణ వేగవంతం చేస్తామని తెలియజేశారు.

## ఆళ్ళగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్ లో శాంతి పూజలు

కర్నూలు మార్చి 8, (న్యూస్ పల్స్)కేర్నూలు జిల్లా ఆళ్ళగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్ లో శాంతి పూజలు జరిపారు. గత కొన్ని రోజులుగా కేసులు ఎక్కువ కావడంతో పాటు కొద్ది రోజుల క్రితం కానిస్టేబుల్ పాము కాటు గురికావడం వంటివి జరగడంతో ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ నందు పోలీసులు శాంతి పూజలు నిర్వహించారు.. పూజరిని పిలిపించి పోలీస్ స్టేషన్ అవరణంలో గోవు మూత్రం చల్లి దేవునికి శాంతి పూజలు నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు.

## సంగం బ్యారేజీకి గౌతమ్ పేరు

విజయవాడ, మార్చి 8, (న్యూస్ పల్స్)టీవల మృతి చెందిన ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్రెడ్డికి ఘనంగా నివాళులర్పించింది ఆంధ్రప్రదేశ్ శాసనసభ. మరో ఆరు వారాల్లో పూర్తయ్యే సంగం బ్యారేజ్కు గౌతమ్ పేరు పెడుతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. సంగం బ్యారేజ్ను మేకపాటి గౌతమ్ సంగం బ్యారేజ్గా వ్యవహరిస్తామని చెప్పారు. గౌతమ్రెడ్డి భౌతికంగా లేకపోయిన ఆయన కలలు, ఆకాంక్షలను కచ్చితంగా నెరవేరుస్తామన్నారు సీఎం జగన్. గౌతమ్ తండ్రి కోరిక మేరకు.. ఉదయగిరిలోని కాలేజ్కు కూడా గౌతమ్పేరు పెట్టి.. వ్యవసాయ, హార్టికల్చర్ కోర్సులను ప్రవేశపెడుతామన్నారు. అలాగే వెలిగొండ ప్రాజెక్ట్ను యుద్ధప్రాతిపదినక పూర్తిచేయడంతోపాటు.. ఉదయగిరిలోని డిగ్రీకాలేజ్ను కూడా అభివృద్ధి చేస్తామని సభలో ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు.అంతకు ముందు మంత్రిగా గౌతమ్రెడ్డి సేవలను కొనియాడిన ఏపీ అసెంబ్లీ ఆయనకు ఘనంగా నివాళి అర్పించింది. 2 నిమిషాలు మౌనం పాటించిన తర్వాత అసెంబ్లీని ఎల్లుండికి వాయిదా వేశారు స్పీకర్ తమ్మినేని సీతారాం. గౌతమ్రెడ్డి లేని లోటు పూడ్చలేనిదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తెలిపారు. గౌతమ్రెడ్డి మృతి తనకు,పార్టీకి, రాష్ట్రానికి తీరని లోటు అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రెండోరోజు గౌతమ్రెడ్డి మృతిపై ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. సభ్యులు ప్రసంగించిన అనంతరం సీఎం వైఎస్ జగన్ ప్రసంగించారు. గౌతమ్రెడ్డి తనకు చిన్నప్పట్నుంచి మంచి స్నేహితుడని గుర్తు చేసుకున్నారు.మంచి స్నేహితుడ్ని కోల్పోవడం బాధాకరమని అన్నారు. గౌతమ్రెడ్డి అకాల మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు. చాలా సందర్భాల్లో గౌతమ్రెడ్డి తనకు అండగా నిలబడ్డారని సీఎం జగన్ గుర్తుచేశారు. ఆయన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించారని తెలిపారు. రాష్ట్రంలోకి కొత్త కంపెనీలు రావడంలో గౌతమ్రెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు.పారిశ్రామిక మంత్రిగా గౌతమ్రెడ్డి చాలా కృషి? చేశారని తెలిపారు. గౌతమ్రెడ్డి లేకపోయినా ఆయన కన్న కలలు నెరవేరుస్తామని సీఎం జగన్ అన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా ఉదయగిరికి తాగునీటిని అందిస్తామని తెలిపారు. సంగం బ్యారేజీ పనులను 6 వారాల్లో పూర్తి చేస్తామని అన్నారు. సంగం బ్యారేజీకి మేకపాటి గౌతమ్రెడ్డి పేరు పెడతామని అసెంబ్లీలో సీఎం వైఎస్ జగన్ ప్రకటించారు.జీర్ణించుకోలేకపోతున్నాఏపీ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజుకు కొనసాగుతున్నాయి. ఇటీవల సంభవించిన మంత్రి మేకపాటి గౌతమ్రెడ్డి మరణంపై ఏపీ అసెంబ్లీ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. సీఎం జగన్ స్వయంగా సంతాప తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు. గౌతమ్ రెడ్డి మరణంపై ఆయన ప్రసంగిస్తూ.. ఆ వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.సంతాప తీర్మానం సందర్భంగా మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడారు. గౌతమ్ రెడ్డి మరణం చాలా లోటని ఆయన అన్నారు. ఆయన మరణంపై మాట్లాడాల్సిన అవసరం వస్తుందని అనుకోలేదని.. తన పక్కన సీటులో కూర్చోవాల్సిన వ్యక్తి లేడంటే జీర్ణించుకోలేకపోతున్నానని అన్నారు.

## కోట్ల టర్నోవర్ కు ఎదిగిన సునీత

విజయనగరం, మార్చి 8, (న్యూస్ పల్స్)ఒకప్పుడు ఆమె సాధారణ గృహిణి.. ఇప్పుడు వందల మందికి ఉపాధి కల్పిస్తున్న సక్సెస్ ఫుల్ ఉమెన్.. అంతే కాదు.. దేశ, విదేశాలకు తమ ఉత్పత్తుల ఎగుమతులతో అందరి మన్ననలు పొందుతూ పారిశ్రామికవేత్తగా ఎదిగారు. కోట్ల రూపాయల టర్నోవర్ సాధించారు. ఎన్నో ఒడుదొడుకులు, మరెన్నో సవాళ్లు. ఇలా ఒక్కొక్క సమస్యను అధిగమించి విజయపథం వైపు దూసుకెళ్లారు విజయనగరం జిల్లాలోని ఓ మహిళ. ఆమె పేరు అన్నాడి సునీత. ఇంజినీరింగ్ విద్యలో చేరాక కొద్ది రోజులకే ఆమెకు వివాహమైంది. దీంతో చదువుకు ఫుల్ స్టాప్ పడింది. వైవాహిక జీవితం సంతోషంగా ఉన్నా ఏదో ఒకటి సాధించాలనే తపన మాత్రం ఆమెను కలవరపాటుకు గురి చేసేది. ఆ క్రమంలోనే ఏదో ఒకటి సాధించాలని నిర్ణయించుకున్నారు. మహిళల వంటింటికి అవసరమైన పసుపు తయారీ వైపు దృష్టి సారించారు. వ్యాపారం మొదట్లో పరిస్థితులు అంతగా సహకరించలేదు. ఫలితంగా ఇంట్లోనే స్వతహాగా పసుపు తయారీ చేసి విక్రయించడం ప్రారంభించారు. పసుపు తయారీ కోసం అవసరమైన పసుపు కొమ్ములు సేకరించేందుకు ఏజెన్సీకి వెళ్లే వారు. సంతలతో పాటు నేరుగా రైతుల వద్దకు వెళ్లి పసుపు కొమ్ములను కొనుగోలు చేసేవారు. తరువాత కొద్దిరోజులకు వ్యాపారం బాగా సాగడంతో మరో ఐదుగురుని పనిలోకి తీసుకున్నారు.ఆమె తపన, కష్టపడే తత్వాన్ని గమనించిన భర్త, ఇతర కుటుంబ సభ్యులు తమవంతు సహకారం అందించేవారు. భర్త ముడి పదార్థాలు కొనుగోలు చేస్తే సునీత ఆర్గానిక్ పసుపు తయారీలో నిమగ్నమయ్యేవారు. అలా అంచెలంచెలుగా ఎదుగుతూనే ఆగిపోయిన చదువుపై కూడా దృష్టి సారించారు. ఆంధ్రా యూనివర్సిటీలో ఎమ్ఏ, ఎమ్ బీఏ పూర్తి చేశారు. ఓ వైపు చదువు, మరో వైపు వ్యాపారంలో బిజీగా గడుపుతూ లక్ష్యం వైపు అడుగులు వేశారు. అలా 2005లో ఒక కుటీర పరిశ్రమగా ప్రారంభమైన వ్యాపారం నేడు ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు రెండు వందల మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగింది. పసుపుతో పాటు, కుంకుమ, మసాలా పౌడర్స్ కూడా తయారుచేసి విశేష ఆదరణ పొందారు. సునీత తయారు చేసేత ఉత్పత్తులన్నీ పూర్తిగా ఆర్గానిక్ కావటంతో ఇతర రాష్ట్రాలతో పాటు విదేశాల్లో సైతం వీటికి మంచి గిరాకీ వచ్చింది. కేరళ, చెన్నై లలో ప్రఖ్యాతిగాంచిన దేవాలయాల్లో ఈమె తయారు చేస్తున్న పసుపు, కుంకుమలను పూజా కైంకర్యాలకు వాడుతున్నారు.క్షేత్రస్థాయి నుంచి స్వయంశక్తితో ఉన్నత స్థానానికి వచ్చిన పారిశ్రామిక వేత్త సునీతకు ఇంకా ఏదో చేయాలనే తపన మాత్రం పోలేదు. తమ పరిశ్రమను మరింతగా అభివృద్ధి చేసి.. నాణ్యమైన ఉత్పత్తులను దేశంలోని అన్ని ప్రాంతాలకు అందేలా, ప్రతి వంటింటి మహిళకు చేరేలా పనిచేయటమే తన ఏకైక లక్ష్యం అని అంటున్నారు. తన ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని, గమ్యానికి చేరుకోవడానికి సునీత పడుతున్న కష్టాన్ని చూసిన వారు సునీత ఒక స్ట్రాంగ్ అండ్ సక్సెస్ ఫుల్ ఉమెన్ అని కొనియాడుతుంటారు.

## ఏప్రిల్ 1 నుంచి శ్రీవారి ఆలయంలో ఆర్జిత సేవలు

తిరుమల మార్చి 8, (న్యూస్ పల్స్)తిరుమల శ్రీవారి భక్తులకు శుభవార్త చెప్పింది తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి శ్రీవారి ఆలయంలో ఆర్జిత సేవలను ప్రారంభించాలని నిర్ణయించింది. తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఆర్జిత సేవలను తిరిగి ప్రారంభించి భక్తులను అనుమతించాలని టీటీడీ నిర్ణయించింది. ఈ మేరకు టీటీడీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకారం.. సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన, తిరుప్పావడ, మేల్చాట్ వస్త్రం, అభిషేకం, కల్యాణోత్సవం, డోలోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు నిర్వహిస్తారు. కోవిడ్–19 పరిస్థితుల ముందున్న విధానంలోనే ఆర్జిత సేవా టికెట్ల బుకింగ్ కొనసాగుతుంది. అదేవిధంగా, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలకు సంబంధించి భక్తులు నేరుగా పాల్గొనే విధానంతో పాటు వర్చువల్ విధానం కూడా కొనసాగుతుంది. వర్చువల్ సేవలను బుక్ చేసుకున్న భక్తులు ఆయా సేవల్లో నేరుగా పాల్గొనే అవకాశం లేదు. వారికి దర్శనం కల్పించడంతోపాటు ప్రసాదాలు అందించడం జరుగుతుంది. అడ్వాన్స్ బుకింగ్లో ఆర్జిత సేవలను బుక్ చేసుకున్న వారిని, ఉదయాస్తమాన సేవ, వింశతి వర్ష దర్శిని సేవలు బుక్ చేసుకున్న వారిని ఏప్రిల్ 1వ తేదీ నుండి కోవిడ్–19 నిబంధనలు పాటిస్తూ ఆయా సేవలకు అనుమతిస్తారు

## కాదందని... చంపేశాడు

శ్రీకాకుళం, మార్చి 8, (న్యూస్ పల్స్)మాజంలో రోజురోజుకు నేర ప్రవృత్తి పెరిగిపోతోంది. వీటిని నియంత్రించేందుకు ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేస్తున్నా నిందితుల్లో ఎలాంటి మార్పు రావడం లేదు. ఈ క్రమంలో మహిళలపై దాడులు ఇటీవలి కాలంలో బాగా పెరిగిపోయాయి. ఒంటరిగా ఉన్న సమయంలో వేధించడం కోరిక తీర్చాలని ఒత్తిడి చేయడం వంటి దురాగతాలకు పాల్పడుతున్నారు. విచక్షణ కోల్పోయి దాడి చేస్తున్నారు. కొన్ని కొన్ని సంఘటనల్లో హత్యలకూ( వెనుకాడటం లేదు. శ్రీకాకుళం జిల్లాలో సరిగ్గా ఇలాంటి ఘటనే జరిగింది. ఓ మహిళతో పరిచయం ఏర్పరుచుకున్న యువకుడు లైంగిక కోరిక తీర్చాలని వేధించాడు. ఆమె నిరాకరించడంతో కత్తెరతో పొడిచాడు. గొంతు, వీపుపై విచక్షణారహితంగా పొడిచి దారుణంగా హత్య చేశాడు. ఆమె కేకలు వేస్తుండగా.. నోరు మూసేసి మరీ ఈ దారుణానికి ఒడిగట్టాడు. అనంతరం అదే ఇంట్లోని బాత్రూమ్ లో స్నానం చేసి, బట్టలు మార్చుకుని అక్కడి నుంచి ఉడాయించాడు. విషయం తెలుసుకున్న స్థానికులు, మృతురాలి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదుతో పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, కోర్టులో ప్రవేశపెట్టారు.శ్రీకాకుళం జిల్లా పొందురు మండలంలోని గోకర్లపల్లి గ్రామానికి చెందిన మహేష్కు ఓ మహిళతో పరిచయం ఉంది. ఈ నెల 4న మహిళతో ఫోన్ లో మాట్లాడిన మహేశ్.. ఆమె ఇంటికి వెళ్లాడు. రాత్రి సమయంలో ఆమెతో మాట్లాడుతూ లైంగిక కోరిక తీర్చాలని ఒత్తిడి చేశాడు. ఆమె నిరాకరించడంతో ప్రాధేయపడ్డాడు. అయినా ఆమె ససేమిరా అనడంతో తీవ్ర కోపంతో విచక్షణ కోల్పోయాడు. పక్కనే ఉన్న కుట్టుమిషన్ కత్తెరతో మెడపై పొడిచాడు. ఈ ఘటనలో మహిళకు తీవ్ర గాయం కాగా ఆమె అరిచింది. ఊహించని ఈ ఘటనతో తీవ్ర భయాందోళనకు గురైన మహేశ్.. ఆ మహిళ బతికి ఉంటే ప్రమాదమని భావించాడు. అదే కత్తెరతో వీపు, మెడపై విచక్షణారహితంగా పొడిచి దారుణంగా హత్య చేశాడు.నిందితుడి ఒంటిపై రక్తం మరకలు ఉండటంతో బాత్రూంలో స్నానం చేసి, దుస్తులు వేసుకొని ఇంటికి తాళం వేసి వెళ్లిపోయాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. రాత్రయినా ఆమె తలుపు తీయకపోవడంతో స్థానికులు మహిళ ఇంటికి వెళ్లారు. వారు వచ్చి తలుపులు తెరిచి చూసి షాక్ అయ్యారు. మృతురాలి తల్లి గురుగుబెల్లి అమ్మడు ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




డోన్ మార్చి 8, ( విభారె) అంతర్జాతీయ మహిళ దినోత్సవం ను డోన్ పాతపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు, స్థానిక పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం ఉదయం ప్రధానోపాధ్యాయరాలు పద్మావతమ్మ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవంను నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ముందు గా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు, ఆ తర్వాత వారు మాట్లాడుతూ మహిళా హక్కుల పరిరక్షణ కోసం 14 గంటల పనిగంటలను 8గంటలకు తగ్గించడానికి ఈ రోజునే ప్రపంచమంతా జరిగిన పోరాటం ఫలితంగా సాధించిన విజయం గా చెప్పవచ్చు అని ఆమె అన్నారు, మహిళలకు రక్షణ కరువైందని,దిశా చట్టం పై అవగాహన కలిగి ఉండాలన్నారు, సీనియర్ ఉపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి, శివ ప్రసాద్, వెంకటేశ్వర్ గౌడ్, లక్ష్మయ్య, వెంకట రమణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చక్కగా చదివి ఉన్నత చదువులు పొంది మంచి ఉన్నత పదవులు పొందాలన్నారు,ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ గారికి, శాలువా కప్పి, పూలమాల సమర్పించారు, ఈ పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య రీత్యా అనేక సేవలందించిన హెల్త్ అసిస్టెంట్ సునీత, శ్రీలక్ష్మి, ఆశావర్కర్ శోభా రాణిలను ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రవిశేఖర్, చంద్రశేఖర్ గౌడ్, టి.శ్రీనివాసులు, లక్ష్మి కాంత రెడ్డి,భూకాంతరెడ్డి, మద్దిలేటి,జి.సుబ్బారాయుడు,సుభాష్, మధుసూదన్ రెడ్డి,యు.శ్రీనివాసులు, జయ సుబ్బారాయుడు, రమేష్,వై.శ్రీనివాసులు, ఆదినారాయణ, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, అల్లిపీరా సురేష్, మునిరాజు, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు చంద్రబాబు కృషి




- జగన్ సర్కారులో మహిళలకు రక్షణ కరువు
- కోట్ల క్యాంపు కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ఎమ్మిగనూరు మార్చి 8, ( విభారె) :- మహిళలను రాజకీయంగా,సామాజికంగా,ఆర్థికంగా అన్ని రంగాలలో మహిళా సాధికారతకు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేశారని టీడీపీ నేతలు పేర్కొన్నారు.మాజీ కేంద్ర మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను స్థానిక కోట్ల క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.తెదేపా పార్టీ నేతలు కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ జి.అల్తాఫ్, మాజీ ఉప్పర (సగర) ఫెడరేషన్ స్టేట్ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు మహిళా నాయకురాలు శ్రీమతి గోకారమ్మను శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి, సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు జగన్ సర్కారులో మహిళలకు రక్షణ కరువైందని,మహిళలపై హత్యలు, అత్యాచారాలు రోజురోజుకు మితిమీరి పోయాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. దిశ చట్టాన్ని దిక్కులేకుండా చేశారని, కేంద్రంతో చట్టబద్ధత పార్లమెంట్లో ఆమోదింప చేసుకోలేని దుస్థితిలో జగన్ ఉన్నారని ఆరోపించారు. నాడు మహిళల ఆత్మ గౌరవం కోసం మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి సారా నిషేధం, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సంపూర్ణ మద్యపాన నిషేధం చేసి మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడితే నేడు జగన్ రాష్ట్రాన్ని మద్యం, హెరాయిన్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు కేంద్రంగా మార్చారని తెలిపారు.నారా చంద్రబాబునాయుడు తన హయాంలో మహిళలకు పసుపు- కుంకుమ, వడ్డీ రాయితీ, రుణాల రద్దు కింద రూ.22.750 కోట్లు చెల్లింపు చేశారని, స్త్రీ నిధి కింద రూ.4 వేల కోట్లు అదనపు రుణ సహాయం చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు తన హయాంలో పెళ్ళికానుక పేరుతో ఆడపిల్లలకు బీసీలకు రూ.35వేలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రూ.50 వేలు, కాపులకు రూ.30 వేలు, కులాంతర వివాహాలకు రూ.75 వేలు రుణ సహాయం ఉచితంగా అందిస్తూ తండ్రి పాత్ర వహించాడని పేర్కొన్నారు.మహిళలు అణచివేతకు,వివక్షతకు, హత్యలు,అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు గోకారమ్మ,మహేశ్వరమ్మ,సుజాత,వెంకట దుర్గ,రాధాబాయి, మల్లేశ్వరి భాయి, ఇందిరా బాయి, శాంతి, లొడ్డా ఆదెమ్మ, కోట్ల క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ శంకరన్న, తదితరులు పాల్గొన్నారు.

# క్రమ శిక్షణతోనే ఉన్నత లక్ష్యాలు సాధన



-జూనియర్ సివిల్ జడ్జి గురు అరవింద్

ఎమ్మిగనూరు (విభారె ప్రతినిధి):- బాలికలు క్రమ శిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా చదువులు సాగించాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి గురు అరవింద్ అన్నారు. మాచాని సోమప్ప బాలికల పాఠశాలలో జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జి గురు అరవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ బాలికలు ప్రణాళికా బద్ధంగా చదువుకొని ఉన్నత లక్ష్యాన్ని సాధించే దిశగా పయనించాలని అన్నారు. బాలికలు క్రియాశీలకమైన అంశాలపై నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలని, ప్రతి ఒక్కర్లో ఇమిడి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని అన్నారు. సాంకేతికతను వినియోగించుకుని మహిళా సాధికారత దిశగా అడుగులు వేయాలని సూచించారు. బాలికల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళల రక్షణకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివాహాల రిజిస్ట్రేషన్, గృహ హింస, ర్యాగింగ్ నిరోధక చట్టం, వినియోగదారుల సేవా చట్టం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడ్వొకేట్ ఆనంద్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, బాలికల తల్లిదండ్రులు కూడా వారి పట్ల ఆంక్షలు, కట్టుబాట్లను విడనాడాలని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే బాల్య వివాహాలు చేయకుండా, పనిలో పెట్టకుండా వారిని ప్రోత్సహించి బాలికల సామాజిక ఎదుగుదలకు తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మేయర్ కు కృతజ్ఞతలు తెలియజేసిన మున్సిపల్ డ్రైవర్లు

కర్నూలు(విభారె ప్రతినిధి):-హెవి వెహికల్స్ డ్రైవర్లుగా పదోన్నతి కలిపించినందుకు మేయర్ బి.వై. రామయ్యకు ఐదు మంది లైట్ వెహికల్స్ డ్రైవర్లు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ నెల 4న జరిగిన నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశంలో డ్రైవర్లకు పదోన్నతి కల్పిస్తూ తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఐదుగురు లైట్ వెహికల్స్ డ్రైవర్లు (యస్.నాసిర్ బాష, యం.వెంకటేశ్వర్లు,బి.శివ కుమార్ మరియు ప్రజారోగ్య విభాగానికి చెందిన జి.సుంకన్న, కె.మధు బాబు)లను, నగర పాలక సంస్థలో ఖాళీగా ఉన్న 7 హెవి వెహికల్ పోస్టుల్లో, ఈ 5 మందిని హెవి వెహికల్స్ డ్రైవర్లుగా పదోన్నతి కల్పిస్తూ కమిషనర్ డి.కే. బాలాజీ ఆదేశాలు జారీ చేశారు.దీనికి సహకరించిన మేయర్ బి.వై. రామయ్యను మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డ్రైవర్లు మేయర్ తో మాట్లాడుతూ కర్నూలు నగర పాలక సంస్థలో 2011 లో చివరిగా పదోన్నతుల ప్రక్రియ జరిగిందని పాలక వర్గం వచ్చిన తర్వాత మళ్ళీ ఇప్పుడు జరిగిందని హర్షం వ్యక్తం చేశారు.



## కడప జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో జె.వెంకట రామిరెడ్డి అగ్రగణ్యుడు

సిపిఐ ఆధ్వర్యంలో కామ్రేడ్ జె.వి 26 వ వర్ధంతి

బద్వేలు మార్చి 8, ( విభారె)భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కడప జిల్లా ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన జె వెంకట్రామిరెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఆయన పేరుతో ఉన్న జె.వి భవనము నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖర్ ఏరియా కార్యదర్శి జకరయ్య లు మాట్లాడుతూ.... జె వెంకటరామిరెడ్డి గారు కడప జిల్లా వీరపునాయునిపల్లె మండలం అనిమెల గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించి విద్యార్థి దశలో అనంతపురం ప్రాంతంలో చదువుకుంటూ వి కే ఆదినారాయణ రెడ్డి స్ఫూర్తితో కడప జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి పునాదులు వేశారని ఆయన ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఈ తరుణంలో పూర్తి కాలం కార్యకర్తగా రావాలని పార్టీ ఆదేశించడంతో ఉద్యోగాన్ని వదులుకొని కమ్యూనిస్టు జీవితంలోకి ప్రవేశించి కడప జిల్లా తో పాటు రాయలసీమ నీటిపారుదల ప్రాజెక్టుల కోసం అహర్నిశలు కృషి చేశారని ప్రధానంగా గండికోట ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయాలని నాటి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి ఆమరణ నిరాహార దీక్ష సైతం పూనుకొని ప్రభుత్వం మెడలు వంచి గండికోట ప్రాజెక్టు శంకుస్థాపన చేయించిన ఘనత కామ్రేడ్ జె. వెంకట్రామిరెడ్డి దే నని చాలా కాలం పాటు భారత కమ్యూనిస్టు పార్టీ కడప జిల్లా కార్యదర్శి గా పనిచేశారని నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు పనిచేసి ఎంతోమంది కార్యకర్తలను తయారుచేసిన గొప్ప వ్యక్తి అని నేటికీ ఆయన కుటుంబ సభ్యులు కమ్యూనిస్టు పార్టీ తోనే ఉంటున్నారని ఆయన యొక్క ఆశయమైన రాయలసీమ పెండింగ్ ప్రాజెక్ట్ ల కోసం నేటి తరం నాయకులు విశ్రమించ కుండ పోరాటం చేయాలి

# గంగూభాయ్ పరిస్థితి ఏంటీ?




ఆలియా భట్ ప్రధాన పాత్రలో బాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్ సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో రూపొందిన గంగూ భాయ్ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పాన్ ఇండియా రేంజ్ లో ఈ సినిమా ను విడుదల చేయడం జరిగింది. హిందీ తో పాటు పలు భాషల్లో కూడా విడుదల అయిన ఈ సినిమా కు మంచి ఓపెనింగ్స్ దక్కాయి. తెలుగు లో కూడా పాజిటివ్ వసూళ్లు నమోదు అవుతాయని అంతా భావించారు.పవన్ భీమ్లా నాయక్ సినిమా ఉండటం వల్ల తెలుగు రాష్ట్రాల్లో కాస్త తగ్గాయి. మొత్తంగా సినిమా మంచి వసూళ్లను దక్కించుకున్నట్లుగా ట్రేడ్ వర్గాల వారు అంటున్నారు. లేడీ ఓరియంటెడ్ మూవీస్ ఒక మోస్తరు వసూళ్లు నమోదు చేయడం గొప్ప విషయం గా భావిస్తూ ఉంటారు. అలాంటి నేపథ్యంలో ఈ సినిమ ఇప్పటి వరకు 70 కోట్ల వసూళ్లను రాబట్టింది. లాంగ్ రన్ లో ఈ సినిమా వంద కోట్ల మార్క్ ను అందుకోవడం ఖాయం అనిపిస్తుంది.గతంలో కంగనా రనౌత్ నటించిన మణికర్ణికతో పోల్చితే ఈ సినిమా మరింత ఎక్కువ వసూళ్లు నమోదు చేస్తుంది అంటూ బాలీవుడ్ ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాని కంగనా రనౌత్ మాత్రం ఆలియా భట్ సినిమా వసూళ్ల విషయంలో విమర్శలు చేస్తూ పరోక్షంగా సోషల్ మీడియా లో పోస్ట్ లు పెడుతూ గంగూ భాయ్ సినిమా ను అవమానిస్తున్నట్లుగా కామెంట్స్ చేస్తోంది అంటూ టాక్ వినిపిస్తుంది.ఈ సినిమా లో ఆలియా భట్ తో పాటు అజయ్ దేవగన్ కూడా నటించాడు. ఒక వేశ్య తన వర్గం వారి అభ్యున్నతి కోసం ఎలాంటి పని చేశారు. ఆమె చేసిన సంఘ సంస్కరణ లు ఏంటీ అనేది ఈసినిమా లో చూపించడం జరిగింది. సంజయ్ లీలా భన్సాలీ పేరు చెప్పగానే భారీ సినిమా లు గుర్తుకు వస్తాయి. ఈ సినిమా ఆయన స్థాయికి తగ్గట్లుగా ఉందంటూ రివ్యూలు మరియు ప్రేక్షకుల నుండి టాక్ వచ్చింది.గంగూ భాయ్ సినిమా చిత్రీకరణ సమయంలో కరోనా వల్ల చాలా ఆలస్యం అయ్యింది. ఆలియా భట్ అభిమానులు ఈ సినిమా కోసం నెలల తరబడి ఎదురు చూశారు. ఎట్టకేలకు వారి ముందుకు రావడంతో భారీగా వసూళ్ల కుమ్మరిస్తున్నారు.ప్రస్తుతం సినిమాకు సంబంధించిన వసూళ్ల విషయంలో కొందరు విమర్శలు చేస్తున్నా యూనిట్ సభ్యులు మాత్రం చాలా సంతృప్తిగా ఉన్నామని అంటున్నారు. సినిమా ఇప్పటికే బ్రేక్ ఈవెన్ అనే ప్రచారం కూడా జరుగుతోంది.

# మహేష్ ఫ్యాన్స్ కి జక్కన్న నుంచి అదిరిపోయే అప్ డేట్!

'బాహుబలి' తరువాత రాజమౌళి నుంచి వస్తున్న సినిమా 'ఆర్ ఆర్ ఆర్'. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ తొలిసారి కలిసి నటించిన భారీ మల్టీస్టారర్ పాన్ ఇండియా మూవీ ఇది. డీవీవీ దానయ్య అత్యంత భారీ స్థాయిలో నిర్మించిన ఈ చిత్రం ఎట్టకేలకు మార్చి 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలో ఈ మూవీ తరువాత రాజమౌళి చేయబోతున్న క్రేజీ ప్రాజెక్ట్ పై ప్రస్తుతం ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఎస్ఎస్ఎంబీ29 అనే వర్కింగ్ టైటిల్ తో రాబోతున్న ఈ మూవీ ఇప్పుడు టాక్ ఆఫ్ ద ఇండస్ట్రీగా మారింది.'ఆర్ ఆర్ ఆర్' తరువాత రాజమౌళి సూపర్ స్టార్ మహేష్ బాబుతో ఓ భారీ పాన్ ఇండియా మూవీని ప్లాన్ చేస్తున్నానంటూ ప్రకటించిన విషయం తెలిసిందే. కోవిడ్ టైమ్ లో మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని దర్శకుడు రాజమౌళి వెల్లడించారు. అప్పటి నుంచి ఈ ప్రాజెక్ట్ పై వరుస కథనాలు వినిపిస్తూనే వున్నాయి. జక్కన్న - మహేష్ ల తొలి కలయికలో రాబోతున్న సినిమా ఇలా వుంటుందని కొంత మంది ఈ నేపథ్యంలో వుంటుందని కొంత మంది ప్రచారం చేయడం మొదలైంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఎలా వెండబోతోంది?.. ఏ నేపథ్యంలో ఈ సినిమా చేయబోతున్నారు? అనే విషయాల్ని ఇంత వరకు రాజమౌళి ప్రకటించలేదు.కానీ ఈ మూవీ ఆఫ్రికా ఫారెస్ట్ నేపథ్యంలో సాగే అడ్వెంచరస్ యాక్షన్ థ్రిల్లర్ అని రచయిత రాజమౌళి ఫాదర్ విజయేంద్ర ప్రసాద్ ఆ మధ్య ఈ ప్రాజెక్ట్ నేపథ్యంపై క్లారిటీ ఇచ్చారు. అయితే ఇప్పటికీ ఈ మూవీకి సంబంధించిన అప్ డేట్ ని రాజమౌళి ఇవ్వడం లేదు. 'ఆర్ ఆర్ ఆర్' కానున్న నేపథ్యంలో మహేష్ - రాజమౌళి కలయికలో సెట్స్ పైకి రానున్న ఎస్ఎస్ఎంబీ29 కి సంబంధించిన ఆసక్తికరమైన అప్ డేట్ ఒకటి నెట్టింట వైరల్ గా మారింది. ఈ భారీ చిత్రాన్ని గతంలో రాజమౌళి ఇచ్చిన మాట కోసం దుర్గా ఆర్ట్స్ అధినేత కె.ఎల్. నారాయణ కు చేయబోతున్న విషయం తెలిసిందే.'ఆర్ ఆర్ ఆర్' రిలీజ్ అవుతున్ననేపథ్యంలో మహేష్ ప్రాజెక్ట్ పై దృష్టి పెట్టిన రాజమౌళి ఇటీవలే నిర్మాత హీరోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారని ఈ చిత్రానికి సంబంధించిన పక్కా ప్రణాళికని వివరించారని తెలుస్తోంది. ఈ ఏడాది చివర్లో ఈ ప్రాజెక్ట్ ని ప్రారంభించాలని 2024 దసరాకు భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నారట. ఈ విషయం తెలిసి ఫ్యాన్స్ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నట్టుగా నెట్టింట ప్రచారం జరుగుతోంది.



# 90 ఏళ్లనాటి సుందరాన్ని 2022లో చూస్తాం!

నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో 'అంటే సుందరానికి' చిత్రం తెరకెక్కుతోన్నసంగతి తెలిసిందే. ఇందులో సుందరానికి జోడీగా మలయాళం బ్యూటీ నజ్రియా నజీమ్ నటిస్తుంది. చిత్రీకరణ పూర్తిచేసుకున్న సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఇందులో నాని బ్రాహ్మణ యువకుడి పాత్రలో నటిస్తున్నాడు. తాజాగా సినిమాకి సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్ డేట్స్ రివీల్ అయ్యాయి.హైదరాబాద్ లో ని ఓ పాతకాలపు ఇంట్లో సగం షూటింగ్ పూర్తిచేసారు. వెస్ట్ మారేడు పల్లిలోని ఉన్న 90 ఏళ్ల కాలం పరిస్థితులకు అనుగుణంగా ఇంటికి మేకోవర్ చేసారు. సన్నివేశాలు వాస్తవంగా ప్రామాణికంగా ఉండాలని దర్శకుడు ఆ కాలం నాటికి వెళ్లినట్లు తెలుస్తోంది. దాదాపు నెల రోజుల పాటు షూటింగ్ ఇదే ఇంట్లో చేసారు. 40-50 శాతం షూటింగ్ ఇక్కడే చేసారుట. నాని సహా సినిమాలో కీలకమైన నటీనటులపై ఆ ఇంట్లోనే సన్నివేశాలు చిత్రీకరించినట్లు తెలుస్తోంది.ఇంటి మేకోవర్ కోసం యూనిట్ బాగానే శ్రమించింది. ప్రొడక్షన్ డిజైనర్ లతా నాయుడు కంటున్యూటీ సన్నివేశాల కోసం ప్రత్యేకంగా కొన్నిసెట్లను సైతం సిద్దంచేయడం..ఆర్ట్ వర్క్ లో కీలకపాత్ర పోషించారు. కోవిడ్ కారణంగా కొంత ఇబ్బంది ఎదురైనప్పటికీ షూట్ విషయంలో ఎక్కడా రాజీ పడలేదని తెలుస్తోంది. దశల వారీగా ఇదే ఇంట్లో షూటింగ్ చేసారు. అంటే సుందరం ఎంత పాత మనిషిగా కనిపిస్తాడో ఊహించొచ్చు.90 ఏళ్ల నాటి సుందరాన్ని తెరపై 2022లో చూడబోతున్నాం. ఆ ఇంటి కోసం దాదాపు మూడు నెలలు పాటు టీమ్ అన్వేషించగా దొరికిందిట. సుందరం కథకి..పాత్రకి ఆ ఇల్లు అయితేనే పక్కాగా సూటవుతుందని భావించి 90 ఏళ్లు వెనక్కి వెళ్లినట్లు తెలుస్తోంది. షూటింగ్ మొదటి రోజున నాని ఆ ఇంటిని చూసి పర్ఫెక్ట్ ఛాయిస్ అని భావించాడుట.సినిమాలో ఆ ఇల్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని టీమ్ చెబుతుంది. మరి ఆ ప్రత్యేకత ఎంత సర్ ప్రైజ్ గా ఉటుందో తెలియాలంటే జూన్ 10 వరకూ వెయిట్చేయాల్సిందే. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రోమో కి మంచి రెస్పాన్స్ వచ్చింది.



# మటన్ రోల్స్ కోసం వెళ్లి రిస్క్‌లో పడిన టీమిండియా స్టార్ బ్యాటర్..!




టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లికి సంబంధించిన ఆసక్తికర విషయాన్ని అతని చిన్ననాటి మిత్రుడు, భారత అండర్ 19 జట్టు మాజీ సభ్యుడు ప్రదీప్ సాంగ్వాన్ ఇటీవల ఓ ప్రముఖ మీడియాకు రాసిన వ్యాసంలో షేర్ చేసుకున్నాడు. జూనియర్ క్రికెట్‌లో కోహ్లికి రూమ్ మేట్ అయిన సాంగ్వాన్.. 2008 అండర్19 ప్రపంచకప్‌కు ముందు జరిగిన ఓ సంఘటనను తన వ్యాసంలో ప్రస్తావించాడు. చిన్నతనంలో కోహ్లి స్ట్రీట్ ఫుడ్‌ను చాలా ఇష్టంగా తినేవాడని.. కూర్మా రోల్స్, చికెన్ రోల్స్ ఇలా కనిపించిన ప్రతి ఐటెంను వదిలేవాడుకాదని, 2008కి ముందు దక్షిణాఫ్రికా పర్యటనలో(అండర్ 19 జట్టుతో) కూడా ఇలానే స్ట్రీట్ ఫుడ్ (మటన్ రోల్స్) కోసం వెళ్లి లైఫ్‌ను రిస్క్ చేశాడని, అందులో నేను కూడా బాధితుడినేనని గుర్తు చేసుకున్నాడు. తమ జట్టు బస చేసే హోటల్‌కు దగ్గర్లో రుచికరమైన మటన్ రోల్స్ దొరుకుతాయని తెలిసిన వ్యక్తి చెప్పడంతో కోహ్లి తనను వెంటతీసుకు వెళ్లాడని, ఆ స్ట్రీట్ ఫుడ్ దొరికే ప్రాంతం అంత సురక్షితం కాదని, కొన్ని రోజుల ముందే అక్కడ పెద్ద గొడవ జరిగిందని తమ డ్రైవర్ వారించినా కోహ్లి వినలేదని, ఎట్టి పరిస్థితుల్లో అక్కడి వెళ్లి మటన్ రోల్స్‌ను టేస్ట్ చేయాల్సిందేనని పట్టుబట్టాడని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నాడు. ఎట్టకేలకు తాము ఆ ప్రాంతానికి వెళ్లి రుచికరమైన మటన్ రోల్స్‌ను ఆరగించామని, అయితే తిరుగు ప్రయాణంలో కొందరు దుండగులు తమ కారును వెంబడించారని నాటి సంఘటనను గుర్తు చేసుకున్నాడు. కాగా, విరాట్ కోహ్లి టీమిండియాలోకి వచ్చిన కొత్తలో బొద్దుగా ఉన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే 2012 నుంచి కోహ్లి తన ఆహారపు అలవాట్లను మార్చుకుని ఫిట్‌నెస్ పై దృష్టి సారించాడు. క్రమం తప్పకుండా వ్యాయామాలు చేస్తూ ఎప్పుడూ ఫిట్‌గా ఉండేలా కష్టపడుతుంటాడు. అత్యుత్తమ ఫిట్‌నెస్ ప్రమాణాలు పాటిస్తూ సమకాలీకులతో పాటు నేటి తరం క్రికెటర్లకు ఆదర్శంగా నిలిచాడు.

## పాపం రైనా.. మరోసారి బిగ్ షాక్... కనీసం ఆ అవకాశం కూడా లేదుగా!

ఇంగ్లండ్ స్టార్ ఓపెనర్ జాసన్ రాయ్ బయో-బబుల్ నిబంధనల కారణంగా ఐపీఎల్-2022 నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. ఐపీఎల్ మెగా వేలంలో రాయ్‌ను రూ. 2 కోట్లకు గుజరాత్ టైటాన్స్ కొనుగోలు చేసింది. అయితే రాయ్ జట్టుకు దూరం కావడంతో అతడి స్థానంలో వేలంలో అమ్ముడుపోని సురేష్ రైనాను భర్తీ చేస్తారని వార్తలు వినిపించాయి.అయితే ఈ వార్తలు అన్నీ ఆవాస్తవమని, గుజరాత్ టైటాన్స్ ఇప్పటికే వేరే ఆటగాడితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. ఆఫ్ఘనిస్తాన్ విధ్వంసకర ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్‌ను రాయ్ స్థానంలో తీసుకుంటున్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన గుజరాత్ టైటాన్స్ త్వరలో చేయనుంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190